సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 20 ఏప్రిల్ 2024 | పేజీలు 13

# పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి

**ప్రణాళికాబద్ధంగా మౌలిక సదుపాయాలు**

**మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా పులివర్తి నాని అడుగులు...బిబి టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్**

పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి, ప్రణాళికాబద్ధంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, నా భర్త పులివర్తి నాని కృషి చేస్తారని ఆయన సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శుక్రవారం మహిళా శక్తికి అండగా కార్యక్రమాన్ని మహిళలతో కలిసి తిరుపతి రూరల్ మండలం, పేరూరు పంచాయతీ, జనార్ధన్ కాలనీలో నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజల కష్టాలు అన్నీఇన్నీ కావన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారడీ మాటలకు

మిగతా 2లో

## పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాల కల్పన ఉండేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**



**తిరుపతి మేజర్ న్యూస్**

ఆర్ఓ లు పెండింగ్ క్లెయిమ్స్ ఈ నెల 25 లోపు తప్పక పూర్తి చేసేలా రోజువారీ సమీక్షతో చర్యలు ఉండాలని, అలాగే సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాల కల్పన ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఈఆర్ఓ లు, ఎఈఆర్ఓ లతో వర్చువల్ విధానంలో నోడల్ అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

2లో..

## జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తాం

**జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్**

2లో..



# కుప్పం గడ్డ ...టీడీపీ అడ్డా...!

**భువనమ్మకు అడుగు అడుగునా.. జననీరాజనం...**

**లక్ష్మీపురం ఆలయంలో మసీదు, చర్చిలో భువనేశ్వరి పూజలు.**

**కుప్పంలో టీడీపీ భారీ ర్యాలీ.... చంద్రబాబు నామినేషన్ కు విరాళాలు వెల్లువ.**

**చంద్రబాబు తరపున నామినేషన్ దాఖలు చేసిన భువనేశ్వరి...**

**ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనను గద్దె దించాలి.**

**టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు జెండాలు వేరైనా అజెండాలు ఒక్కటే.**

**ప్రజలు చంద్రబాబుకు మద్దతుగా ఉన్నారు...నారా భవనేశ్వరి.**



నామినేషన్ దాఖలు చేస్తున్న నారా భువనేశ్వరి

**కుప్పం, మేజర్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తరఫున ఆయన సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం కుప్పంలో నామినేషన్ దాఖలు చేశారు. చంద్రబాబు నాయుడు తరఫున నామినేషన్ దాఖలు చేయడానికి కుప్పం వచ్చిన నారా భువనేశ్వరి కుప్పం చెరువు కట్ట వద్ద నుండి టిడిపి శ్రేణులతో కలిసి కనీ విని ఎరగని రీతిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం, చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ తదితరులతో కలిసి వెళ్లి నారా భువనేశ్వరి చంద్రబాబు తరఫున నామినేషన్ వేశారు. కుప్పం ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులకు నారా భువనేశ్వరి చంద్రబాబు తరఫున రెండు సెట్ల నామినేషన్ దాఖల పత్రాలను అందజేసారు.

మిగతా 4లో



నామినేషన్ దాఖలు చేస్తున్న ఎంపీ రెడ్డప్ప



వివరాలు 5 లో

నామినేషన్ దాఖలు చేస్తున్న రోజా

## నామినేన్ వేస్తున్న పలువురు నాయకులు



వివరాలు 8లో

నామినేషన్ దాఖలు చేస్తున్న కోనేటి ఆదిమూలం



వివరాలు 3లో

నామినేషన్ దాఖలు చేస్తున్న నెలవెల విజయశ్రీ



వివరాలు 4లో

నామినేషన్ దాఖలు మద్దెల గురుమూర్తి

**ముప్పై సంవత్సరాలలో జరగాల్సిన అభివృద్ధిని**

# ఐదు సంవత్సరాలలో చేసి చూపించాము : పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



నామినేషన్ దాఖలు చేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**పండుగలా పెద్దిరెడ్డి నామినేషన్**

**పుంగనూరు,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపత్యం లో నామినేషన్ల ఘట్టం మొదలైనది. అందులో భాగంగా శుక్రవారం పుంగనూరు వై.కా.పా అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమం పండుగలా జరిగింది. మొదటగా హనుమంతురాయుని దిన్నిలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి అటు నుండి రామసముద్రం రోడ్డు ,యయన్.యస్ పేట,పుంగమ్మ చెరువు కట్ట,బ్రాహ్మణ వీధి,సెంటర్ లాడ్జి,నాగప్పాళ్యం,ఇందిరా సర్కిల్ మీదు గా ర్యాలీ సాగింది. అనంతరం జరిగిన భహిరంగ సభ లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలలో జరగాల్సిన అభివృద్ధిని ఐదు సంవత్సరాలలో చేసి చూపించామని,ఇచ్చిన మాటప్రకారం అన్నీ జగన్మోహన్ రెడ్డి అన్నీ చేశారని ఆయన అన్నారు. ఎవరి ఏ అవసరం వచ్చినా నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ ఎన్నికల్లో కూడా భారీ విజయం అందించాలని కోరారు.

మిగతా 4లో



వివరాలు 8లో

నామినేషన్ దాఖలు చేస్తున్న కృపాలక్ష్మి

## బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఓటు,
# శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి చోటు



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎన్డీఏ కూటమి నుంచి, టీడీపీ ఇన్‌చార్జ్ బొజ్జల సుధీర్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. అయితే కీలక ఎన్నికల సమయంలో ఓటు హక్కును తెలివిగా వినియోగించుకోవాలి. ఒక్కసారి వేసే ఓటు, ఐదేళ్ల మన భవిష్యత్‌కు సంబంధించింది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలోని ప్రతి ఓటరూ ఒక విషయాన్ని ఆలోచించాలి. కష్టకాలంలో మనకు అండగా నిలిచిన వారెవరో ముందుగా తెలుసుకోవాలి. కరోనా కంటే విపత్కర పరిస్థితి మన జీవితంలో ఎవరూ చూసి వుండం. భవిష్యత్‌లో మరోసారి అలాంటి మహమ్మారి సృష్టించే విప త్కాలం రాకూడదని ప్రతి ఒక్కరూ కోరుకుం టారు. కరోనా వైరస్ సమయంలో శ్రీకాళహస్తి ని యోజకవర్గం ప్రజల కనీస అవసరాలైన నిత్యావ సర సరుకులను, మందులను అందజేసిన మంచి మనిషి బియ్యపు మధు. కరోనా కాలంలో రక్త సం బంధీకులు సైతం భయంతో దూరమైన అమా నవీయ పరిస్థితుల్లో బియ్యపు నేనున్నా అంటూ మానవత్వాన్ని చాటుకున్నారు. సొంతంగా కోట్లాది రూపాయలు ప్రజలను ఆదుకునేందుకు ఖర్చు పెట్టి మంచి మనసున్న ప్రజాప్రతినిధి అనిపించు కున్నారు. బియ్యపు మధు వల్ల సామాన్య ప్రజ లకు మేలు జరిగిందే తప్ప, ఆయన వల్ల నష్టపో యామని చెప్పే ఒక్కరంటే ఒక్కరు కూడా లేరు. ఇప్పుడు కీలకమైన ఎన్నికల సమయం. రాజకీయాల్లో మధు వల్ల మోసపోయిన ద్వితీయ, తృతీయ శ్రేణి నా యకులెవరూ లేరు. కానీ మధును మోసగించిన వారు బోలెడు మంది. ఫలానా వాళ్లను నమ్ముకుని మధు మో సపోయాడే తప్ప, మోసగించాడనే మాట వినిపించదు. మధు ప్రత్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి. ఏ నాయకుడినైనా కష్టాల్లో ఎక్కడున్నాడనే దాన్ని బట్టి అంచనా వేయొచ్చు. కరోనా కష్ట కాలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలంతా బతుకు జీవుడా అని ప్రాణాల్ని గుప్పిట్లో పెట్టుకుని గడిపారు. ఆ సమయంలో ప్రతిపక్ష నాయ కుడిగా అండగా వుండాల్సిన సుధీర్‌రెడ్డి. ఇవేవీ పట్టిం చుకోకుండా హైదరాబాద్‌లో గడిపారు. ఆ రెండు మూడేళ్లు శ్రీకాళహస్తి వైపు తొంగి చూసిన పాపాన పోలేదు. నియోజకవర్గ ప్రజలు ఏమయ్యారో కూడా ఎ లకరించే దిక్కులేదు. కానీ ఎన్నికల సమయం వచ్చే సరికి... పదవి కోసం మాత్రం శ్రీకాళహస్తి గుర్తుకొ చ్చింది. కరోనా కష్టకాలంలో అందరికీ అండగా ఉన్న బియ్యపు మధు కావాలా? ప్రజల్ని గాలికి వదిలేసి హైదరాబాద్‌లో తాను, తన కుటుంబం అంటూ గడిపిన సుధీర్ కావాలో తెలివిగా తేల్చుకోవాల్సిన సమయం వచ్చింది. మధును ఆదరిస్తే, ప్రజానీకాన్ని ఐదేళ్ల పాటు కంటికి రెప్పలా కాపాడుకుంటారు. మీలో ఒకడిలా, మీ కష్టాల్లో పాలుపంచుకుంటాడు. సుధీర్‌ను ఆదరిస్తే, ఆయన కోసం అందరూ బతకాల్సి వుంటుంది. విజ్ఞతతో ఓటు వేయాల్సిన బాధ్యత ఓటర్లగా మనపై వుంది. కనుక వైఎస్‌ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

## పట్టణాలకు దీటుగా
# పల్లెలు అభివృద్ధి

ఓట్లేసిన ప్రజలను ఇప్పుడు కల్లబొల్లి మాటలతో మరోసారి మాయచేయాలని చూస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు అండగా ఆసరా పథకాన్ని అందించి, ఆదుకుంటామని, తల్లికి వందనం పథకంలో కుటుంబంలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి పథకాన్ని అందిస్తామని చెప్పారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు జిల్లా పరిధిలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పులివర్తి సుధారెడ్డి తెలిపారు. రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం 5 కేజీలు, రాష్ట్ర ప్రభుత్వం 5 కేజీలు కలిపి 10 కేజీలు ఇవ్వాల్సి ఉండగా 5 కేజీలు మాత్రమే ఇస్తు మిగిలిన 5 కేజీలను ఎమ్మెల్యే కార్వేటినగరం లోని బీరు ఫ్యాక్టరీ కి అమ్ముకోవడం అత్యంత విచారకర అంశమన్నారు. పేదల కడుపు కొట్టే పాలకులకు ఈ సారి ఎన్నికల్లో ఖచ్చితంగా బుద్ధి చెప్పాలని ఆమె కోరారు. అనంతరం మహిళలు స్థానిక సమస్యల్ని పులివర్తి సుధారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజ్, స్ట్రీట్ లైట్స్ , ఇంటి పట్టాలు, రోడ్ల సమస్యలు పరిష్కారించాలని కోరారు. ముఖ్యంగా యువత గంజాయికి బానిసలవుతున్నారని గంజాయి విక్రయాలను పూర్తిగా అరికట్టాలని కోరారు. ప్రతి చోటా ఇవే సమస్యలు ఉన్నాయని ఒక్కో సమస్యను ప్రణాళికాబద్ధంగా పులివర్తి నాని పరిష్కారిస్తారని పులివర్తి సుధారెడ్డి భరోసా ఇచ్చారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి నా భర్త పులివర్తి నానిని గెలిపించాలని కోరారు.



## కుప్పం నియోజకవర్గం ప్రభావవంతులతో
# నారా భువనేశ్వరి ముఖాముఖి సమావేశం

కుప్పం, మేజర్‌న్యూస్ :.కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు అన్ని రంగాల వారిని ఆదుకుంటూ వచ్చారు.14ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన విజనరీ నాయకులు కుప్పం నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించడం ఈ నియోజకవర్గ అదృష్టం.రానున్న ఎన్నికల్లో మరోసారి చంద్రబాబు కుప్పం నుండి ఎన్నికై తప్పకుండా ముఖ్యమంత్రి అవుతారనినారా భువనేశ్వరి ముఖాముఖి సమావేశంలో అన్నారు.నారా భువనేశ్వరి ఈ సందర్భంగా మాట్లాడుతూ..కుప్పం నియోజక వంగంలో చంద్రబాబు అన్ని రంగాల వారిని ఆదుకుంటూ వచ్చారు.14ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన విజనరీ నాయకులు కుప్పం నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించడం ఈ నియోజకవర్గ అదృష్టం.రానున్న ఎన్నికల్లో మరోసారి చంద్రబాబు కుప్పం నుండి ఎన్నికై తప్పకుండా ముఖ్యమంత్రి అవుతారు.చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక విజన్ 2047తో ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు..వెనుకబడిన రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తారు.ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గంలో తీసుకురావాల్సిన పలు కార్యక్రమాలను అడిగి తెలుసుకోవాలని భువనమ్మ కోరుకున్నారు. అందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రభావం చూపగలిగిన ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో ఒక్కొక్కరు 100ఓట్లు చంద్రబాబుకు ఓట్లు వేయించేలా చూడాలని విజ్ఞప్తి.

పీఎస్ మునిరత్నం, కుప్పం టీడీపీ ఇన్చార్జి:రానున్న ఎన్నికల్లో కుప్పం నుండి చంద్రబాబు 8వసారి శాసనసభ్యులుగా ఎన్నికై, ముఖ్యమంత్రి కాబోతున్నారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం కుప్పం ప్రాంతం. చంద్రబాబు మొట్టమొదటిసారి కుప్పం నుండి ఎమ్మెల్యే అయిన సందర్భంలో ప్రతిపక్ష నేతగా కుప్పం ప్రజలకు అత్యంత సమీపంగా ఉండి వారి సమస్యలు తెలుసుకున్నారు.కుప్పం అభివృద్ధికి సంబంధించి అనేక కోణాల్లో ఆలోచించి ప్రత్యేక ప్రణాళికతో చంద్రబాబు అనేక పనులు చేశారు.1989లో 6వేలు మెజార్టీతో గెలిచిన చంద్రబాబు, 1994లో 50వేలు మెజార్టీతో చంద్రబాబు రెండోసారి కుప్పంలో ఎమ్మెల్యేగా గెలిచారు. కుప్పంలో నీటి సమస్యల పరిష్కారానికి అనేక మార్గాల్లో ముందుకు వెళ్లారు.చంద్రబాబు ఇక్కడ ఎమ్మెల్యేగా రాకముందు 25శాతం ఉన్న అక్షరాస్యత నేడు 80శాతం పైబడి ఉంది.కుప్పం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు చేపడుతున్నారు.కుప్పం అభివృద్ధికి అనేక రకాలుగా ప్రయోగాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. రాజకీయాల్లో శాశ్వత అభివృద్ధికి పనులు చేసే నాయకత్వం



తగ్గింది...అందుకు భిన్నంగా ఆలోచించే వ్యక్తి చంద్రబాబు.చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కుప్పం ప్రజలు మరోసారి తమ ఓటును సైకిల్ గుర్తుపై వేయాలని కోరుతున్నాను.

**కంచర్ల శ్రీకాంత్, టీడీపీ ఎమ్మెల్సీ స్పీచ్:**-నేటి నామినేషన్ కార్యక్రమంతో నా జన్మ ధన్యమైం ది. గతంలో చంద్రబాబుగారు 7సార్లు నామినేషన్ వేసినప్పటికీ...ఈ సంవత్సరం నామినేషన్ చాలా ప్రత్యేక తను సంతరించుకుంది.కుప్పం నియోజకవర్గం మొత్తం ఏకతాటిపైకి వచ్చి చంద్రన్న తరపున భువనమ్మ నామినేషన్ వేసే కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.2024 జూన్ లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు అనే నేను...అని ప్రమాణ స్వీకారం చేసింది మొదలు రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టబోతున్నాయి.రానున్న కాలంలో 20ప్రత్యేక కార్యక్రమాలతో కుప్పం నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక మ్యానిఫెస్టోను రూపొందించాం .ప్రశాంతమైన కుప్పాన్ని చూడాలని చంద్రబాబు కోరుకుంటున్నారు..పోలీస్ స్టేషన్, కోర్టుల అవసరం లేని కుప్పంగా చూడాలని చంద్రబాబు కలలు కంటున్నారు.విశాఖ నుండి కుప్పం వరకు గంజాయి వస్తోంది..యువత భవిష్యత్తు నాశనం అవుతోంది.కుప్పం ప్రజలకు విజనరీ లీడర్ కావాలి...ప్రిజనరీ లీడర్లు అవసరం లేదు.బటన్ నొక్కుడు కేవలం మనల్ని మోసం చేయడానికే అనేది కుప్పం ప్రజలు గమని ంచాలి.బటన్ నొక్కి మనకు రూ.10 ఇచ్చి, వివిధ రూపాల్లో మన రక్తాన్ని వైసీపీ ప్రభుత్వం జలగలా పీల్చేస్తున్నారు.ముఖ్యమంత్రి అయ్యే వ్యక్తికి ఓటు వేసే హక్కు, అవకాశం కేవలం కుప్పం ప్రజలకే దక్కుతుంది...ఈ అవకాశాన్ని కుప్పం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి.ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి పొందిన నాయకుడిని కాదని ఓడిపోయే పిల్ల నాయకుడికి ఓటు వేసి కుప్పం ప్రజలు తమ ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోవద్దని కోరుతున్నాను. చంద్రబాబుకు ఓటు వేసి కుప్పం ప్రజలు తమ ఓటు విలువను పెంచుకోవాలని మనవి చేస్తున్నాను.

## పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాల కల్పన ఉండేలా చర్యలు తీసుకోవాలి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ఓ లు పెండింగ్ క్లెయిమ్స్ పై త్వరితగతిన ఈ నెల 25 లోపు తప్పక చర్యలు తీసుకోవాలని, అలాగే సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాల కల్పన ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హోమ్ ఓటింగ్, అబ్సెంటి ఓటర్లకు, అత్యవసర సర్వీసులు శాఖల ఉద్యోగులకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ విధివిధానాలను వివరించారు. హోమ్ ఓటింగ్ పై సెక్టరల్ అధికారులు, బిఎల్వో లు బాధ్యతగా పనిచేయాలి అని తెలిపారు. ఎపిక్ కార్డులు రిటర్న్ వచ్చినవి బిఎల్వో ల ద్వారా సంబంధిత ఓటరుకు అందేలా పక్కాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నోడల్ అధికారులు వారి సంబంధిత విధులు షెడ్యూల్ మేరకు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ, పెంచల కిషోర్, వివిధ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎన్నికలను
# ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తాం



చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావ రణంలో నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు.శుక్రవా రం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశం నందు చిత్తూరు ఎస్. సి పార్లమెంటు నియోజకవర్గం ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ శంకర్ ప్రసాద్ శర్మ, పుంగనూరు, నగరి, జి. డి నెల్లూరు ఎస్.సి అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ ఎస్. శ్రీనివాస్ ఖన్నా,చిత్తూరు, పూతలపట్ట ఎస్.సి పలమనేర కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రోహన్ ఠాఖుర్, జిల్లా ఎస్పీ మణికంఠ ఛందోలు, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డి ఆర్ ఓ.బి.పుల్లయ్య లతో కలసి జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎక్స్పెండిచర్, ఇన్కమ్ టాక్స్, జిఎస్టి, సి ఎస్ ఎస్టి,లీడ్ బ్యాంక్ మేనేజర్, ఎక్సైజ్,యం సి సి, సి విజిల్ టిమ్స్ నోడల్ ఆఫీసర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. 1771 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు.1266 లొకేషన్స్ ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, వీడియో కవరేజీ, సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరుగుతుందని తెలిపారు. 425 క్రిటికల్ కేంద్రాలలో బయట,లోపల వీడియో కవరేజ్,వెబ్ క్యాస్టింగ్ సూక్ష్మ పరిశీలకులు ఉంటారని తెలిపారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి టిమ్స్ ఏర్పాటు చేసి వారికి ట్రైనింగ్ ఇచ్చి ఇప్పటికే వారి పరిధిలోని 24 గంటలు తనిఖీలు నిర్వహి ంచడం జరుగుతుందని, తనిఖీ సమయం లో వివిధ రకాల వస్తువులు, మద్యం,నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రల నుండి చిత్తూరు జిల్లాలోకి వచ్చే సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతు ందన్నారు. మే 13 న పోలింగ్ రోజు విధులు నిర్వ హించే పిఓ లు,ఏపిఓలు, ఓపిఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని,మే నెల మొదటి వారంలో రెండో విడత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 12న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసి సాయంత్రానికల్లా వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల చేరుకుంటారని తెలిపారు. రూ.50 వేల నుండి పది లక్షలు నగదు పట్టుబడితే ట్రెజరీ కి పంపడం జరుగుతుందని,రూ.10 లక్షల పై అ య్యితే ఇంకమ్ టాక్స్ అధికారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడ గాని యంసి సి వైలేషన్ కాకుండా అన్ని చర్యలు తీసు కోవడం జరుగుతుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్ని కల ఎక్సపెండెచర్ పరిశీలకులకు జిల్లా ఎన్నికల అధికారి వివరి ంచారు.ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వాహనాలను జాగ్రత్తగా తనిఖీలు చేయాలని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, టీమ్స్ వారికి కేటాయించిన ప్రాంతాల తరుచుగా పర్యటించాలన్నారు. తనిఖీ సమయం లో వీడియో కవరేజ్ చేయించాల న్నారు. రాజకీయ పార్టీల నిర్వహించే సమావేశాలు ప్రచారాల కు సంబంది చేసే ఖర్చు ను జాగ్రత్త నమోదు చేయాల న్నా రు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్ల ను జి ల్లా ఎన్నికల అధికారి వివరించడంతో మేము సంతృప్తి చెందామ న్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకుల నోడల్ ఆఫీసర్ మధు సూదన్ రెడ్డి, డిఎస్పీ, లా అండ్ ఆర్డర్ నోడల్ ఆఫీసర్ శరవన్ కుమా ర్, నగర పాలక సంస్థ కమిషనర్,డాక్టర్ జె. అరుణ, యం సి సి నోడల్ ఆఫీసర్ మురళీకృష్ణ, గుణశేఖర్ రెడ్డి, ఇన్కమ్ టాక్స్ జిఎస్టి, సి ఎస్ టి, ఎక్సైజ్ అధికారులు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమం తెలుగుదేశం పార్టీ ఆశయం : గురజాల ప్రతిమ



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**మహిళల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ఆశయమని గురజాల ప్రతిమ అన్నారు. ఈ మేరకు శుక్రవారం చిత్తూరు నగరంలోని 19 వ వార్డు లోని పెన్సనర్స్ కాలని, శ్రీనగర్ కాలని, గాయత్రి నగర్, కాజూరు, 25 వ వార్డు పరిధిలోని బాలాజీ నగర్, మరాఠీ వీది, షాలివీది, గాంధీనగర్ లలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కాజూరు రాజేష్, 19వ వార్డు ఇంచార్జి గౌతమ్, 25వ డివిజన్ ఇంచార్జి శంకర్ ల అధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందించే సూపర్ 6 పథకాలను వివరిస్తూ ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓట్లను ముద్రించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి, బీజేపీ నేతలు రామమూర్తి, చిట్టిబాబు, హేమంత్, పాండ్యన్, ఏ కే హరి, జనసేన నేతలు యశ్వంత్, జయంతి, మురళీ, ధీరజ్, బాబీ, టీడీపీ నేతలు నందకుమార్, నాగలక్ష్మి వనిత, రేవతి, అను, రమాదేవి, సబిత, నాగేశ్వరరావు, రమేష్, శేఖర్, జ్యోతి, గుణ, నవీన్, బాలాజీ, ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన నెలవల విజయశ్రీ



**సూళ్లూరుపేట, (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నిదియోజకవర్గం తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గా నెలవల విజయశ్రీ అభిమానులు కార్యకర్తల మధ్య శుక్ర వారం నామినేషన్ ప త్రాలను సూళ్లూరుపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి సమర్పించారు. ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాపై నమ్మకం ఉంచి సూళ్లూ రుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నా పేరు ప్రకటించడం చా లా సంతోషంగా ఉందని, సూళూరుపేట నియోజకవర్గంలో కచ్చి తంగా తెలుగుదేశం జెండా ఎగరవేస్తామని తెలిపారు. తన విజయం అనంతరం సూళ్లూరుపేట నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి చేసేం దుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కాబోయే ముఖ్యమంత్రి నా రా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ లో సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నెలవల విజయ్ శ్రీ తో పాటు మాజీ మంత్రి పరసారత్నం, వేనాటి సతీష్ రెడ్డి, నెలవల సుబ్ర హ్మణ్యం, సుధాకర్ రెడ్డి, శిరసనంభేటి విజయభాస్కర్ రెడ్డి, మరియు ఆరు మండలాల తెదేపా జనసేన బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

## 200 కుటుంబాలు వైసీపీ లో చేరిక



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు మొదటి హరిజన వాడ రెండో హరిజన వాడ, రామ లింగయ్య కాలనీ, బీసీ కాలనీ తదితర ప్రాంతాల్లోని టీడీపి కి చెందిన 200 కుటుంబాలు వైసీపీ లో చేరారు. టీడీపి పార్టీ కి చెందిన నియోజక వర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కల్లూరు రవి వైసీపీ సీనియర్ నాయకులు చేవూరు విజయ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు . గూడూరు ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి మేరిగ మురళి ధర్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేరిగ మురళి ధర్ , చేవూరు విజయ మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పథకాలే శ్రీ రామ రక్షా అన్నారు. ప్రతి కుటుంబానికి వైసీపీ హయాంలో మంచి జ రిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పాళ్ళ చంద్ర మోహన్ రెడ్డి, కట్టి కాల శేషు, రాజేష్, సనత్ కొట్టు గోవర్ధన్, దారా రమేష్, దారా బాబు ,తదితరులు పాల్గొన్నారు.

**కాంద్రలో...** గూడూరు మండలం లోని కాంద్ర గ్రామం లో వైఎస్ఆర్ సీపీ నాయకులు ముప్పాళ్ళ పెంచలరాజు. నన్నూరు రాజశేఖర్ ఆధ్వర్యంలో వూటుకూరు మహేంద్ర రెడ్డి సమక్షంలో 40 టీడీపీ కుటుంబాలు వైఎస్ ఆర్ సీపీ పార్టీ లో చేరారు. వారిని జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వూటుకూరు మహేంద్ర రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట రెడ్డి,చరణ్ పాల్గొన్నారు.

## కనెక్ట్- 2 ఫార్మర్ ఆర్గానిక్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:**మహతి ఆడిటోరియంలో ఏప్రిల్ 20, 21 వ తేదీల్లో రెండు రోజులు పాటు కనెక్ట్ – 2 ఫార్మర్(ఎన్జీవో) రైతుల సంస్థ వారి ఆధ్వర్యంలో ఆర్గానిక్ మేళ నిర్వహించనున్నట్లు ఆర్గానిక్ రైతులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆర్గానిక్ రైతులు మీడియాతో మాట్లాడారు. మహతిలో రెండు రోజులు పాటు నిర్వహించే ఈ మేళా ద్వారా ఆర్గానిక్ రైతులు నేరుగా తమ ఆర్గానిక్ పంట ఉత్పత్తులను వినియోగదారులకు అమ్ముకోవచ్చు అన్నారు. అంతేకాకుండా సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబాలు వారు పండించిన ఆర్గానిక్ పంటలను ఈ మేళాలో ఏర్పాటు చేసుకొని అమ్ముకునే సదుపాయాన్ని కనెక్ట్ –2 స్వచ్ఛంద సేవ సంస్థ అవకాశం కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రధానంగా దేశవాళీ పంటలను, ప్రకృతి వ్యవసాయ సాగు భూమిని పెంచడం అనేవి ఆర్గానిక్ రైతుల ముఖ్య ఉద్దేశం అన్నారు. మొదటి రోజు 20వ తేదీన ఉ 10.30గం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ఉంటుందని ఉ 11.00గం కషాయాల గంగిరెడ్డి చే ప్రకృతి వ్యవసాయంలో తయారు చేసుకునే కాషాయాల తయారీ ఉంటుందని తెలిపారు. మ 1.00గం ఐదు రకాల దేశవాళీ వారి బియ్యంతో భోజనము మ 3.00గం జె.స్ రెడ్డి చే మిద్దె తోటల వారికి రైతులకు దేశవాళీ పండ్లు పూల మొక్కల గ్రాఫ్టింగ్ పై శిక్షణా కార్యక్రమం ఉంటుందని చెప్పారు.సా 6.00గం డా.సింధు మలర్ చే కంపోస్టింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. అలాగే రెండవ రోజు 21వ తేదీ ఉ 10.00గం విజయరామ్ పండ్ల మొక్కలు వివిధ అంచెల్లో పండించుకోవడంమ 1.00గం ఐదు రకాల దేశవాళీ వారి బియ్యంతో భోజనము మ 2.30గం విజయరామ్ ప్రసంగం కొనసాగింపు – దేశవాళీ వరి ప్రాముఖ్యత, ఇంటి దగ్గర పొలము దగ్గర ఇంకుడు గుంతలు ఎలా ఏర్పాటు చేసుకోవాలి? అనే అంశంపై అవగాహన తెలియజేయడం జరుగుతుందన్నారు.

సా 5.00గం ప్రకృతివనం ప్రసాద్ ఆరోగ్యమైయిన జీవనశైలి పై ప్రసంగం పూర్తిస్థాయిలో ఉంటుందని పేర్కొన్నారు. మేళాలో స్టాల్ రిజిస్ట్రేషన్ కోసం ఆర్గానిక్ ఉత్పత్తి రైతులు సెల్ నెంబర్ 916303606326 ను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రతి ఆర్గానిక్ రైతులు రైతు కుటుంబాలు వినియోగదారులు యువత ప్రధానంగా మహిళలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కనెక్ట్ టు సిబ్బంది ప్రతినిధులు ఆర్గానిక్ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం... కామిరెడ్డి రాజారెడ్డి



**నాయుడుపేట మేజర్ న్యూస్...**రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి. నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే కిలివేటి సంజీవయ్య ఎమ్మెల్యేగా గెలవాలని మీ అందరి ఆశీస్సులు కావాలని మున్సిపల్ ప్రజలను కోరిన వైసిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి. గురువారం నాయుడుపేటలోని పోలేరమ్మ అమ్మవారి దర్శించుకుని ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక ఆధ్వర్యంలో గడియారం సెంటర్ నుండి ప్రచార కార్యక్రమం మొదలైంది. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి తో పాటు నాయకులు కౌన్సిలర్లు అభిమానులు భారీగా పాల్గొన్నారు. గడియారం సెంటర్ నుండి బజార్ వీధిలో ప్రతి షాపు యాజమానితో పలకరిస్తూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో తమ అ మూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై ముద్రించి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తద్వారా రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని. నియోజకవర్గ ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్యను ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని. అలాగే ఎంపీ అభ్యర్థిగా మద్దెల గురుమూర్తిని దీవించాలని ప్రతి ఒక్కరిని కోరారు. ప్రతి ఒక్కరికి పాంప్లెట్ పంపిణీ చేస్తూ వారి చల్లని దీవెనలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కౌన్సిలర్లు అభిమానులు భారీగా పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## కిలివేటి సంజీవయ్యను గెలిపించుకోవడమే లక్ష్యంగా కృషి. ఒట్టూరు దంపతులు



**నాయుడుపేట, (మేజర్ న్యూస్) :**సూళ్లూరుపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గెలు పే ధ్యేయంగా ఎ వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యా దవ్,మాజీ ఏఎంసీ చైర్మన్ ఒట్టూరు రాధా దంపతులు వైసీపీ సీని యర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కురు గొండ ధనలక్ష్మి లతో కలిసి శుక్రవారం మండలం లోని కల్లిపేడు, అయ్యప్పరెడ్డి పాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు ప్రతిగడపకు వెళ్లి ఐదేళ్ల వైసిపి పాలనలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కల్లిపేడు పంచా యతీలో చేపట్టిన అ భివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సంజీవయ్యకు మద్దతుగా ప్ర చారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాల నలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని గు ర్తు చేశారు.జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే అభి వృద్ధి పథకాల అమలతో పాటు, అర్హులందరికీ సంక్షేమ పథ కాలు అందుతాయని అన్నారు. మే నెల 13వ తేదీ జరిగిన ఎన్ని కల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి సూళూరుపేట నియోజకవర్గం అభ్యర్థి కెలి వేటి సంజీవయ్య,అభ్యర్థి మద్దెల గురుమూర్తిలను అత్యధిక మెజా రి టీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్షాల ప్రలోభాలకు గురికా కు ండా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అత్తికాయల కృష్ణవేణి, వైసిపి నాయకులు సిద్ధారెడ్డి ప్రతాపరెడ్డి ,వైసీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లం చిట్టిబాబు, పలువురు నాయకులు పా ల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే వైకాపా పార్టీ లక్ష్యం....చిత్తూరు ఎంపీ రెడ్డప్ప



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.**

ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యంగా ఐదు సంవత్సరాల పరిపాలన కొనసాగించిందని చిత్తూరు వైకాపా ఎంపీ రెడ్డప్ప పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించారని, ప్రజలు మరోసారి వైకాపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొని వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం కాయమని తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో ఏడు నియోజకవర్గాలను వైకాపా ప్రభుత్వం కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## నూరు శాతం పిల్లల నమోదుకు సహకరించాలి



**పుత్తూరు, మేజర్ న్యూస్:**రాబోవు విద్యా సంవత్సరంలో నూరు శాతం పిల్లల నమోదుకు స్వచ్ఛంద సేవా సంస్థలు సహకరించాలని పుత్తూరు ఉపవిద్యా శాఖ అధికారి ప్రభాకర్ రాజు పేర్కొన్నారు శుక్రవారం నెహ్రూ యువజన సేవా సంఘం అధ్యక్షురాలు జ్యోతిలక్ష్మి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకమ రాజు ప్రభాకర్ రాజును సత్కరించారు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ ఉపాధ్యాయులు మోహన్ రాజు నెహ్రూ యువజన సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు
### తాసిల్దార్ ఎన్ వి నరసింహారావు



**వాకాడు, మేజర్‌న్యూస్:** ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు గూడూరు నియోజకవర్గంలోని అన్ని తాసిల్దార్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది అని గూడూరు నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ఎన్ వి నరసింహారావు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం వాకాడు తాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెల్ప్ డెస్క్ ద్వారానే సంబంధిత పోస్టల్ బ్యాలెట్ లు పొందెందుకు ఈనెల 22న చివరి తేదీ. ఎక్కడ ఓటు ఉంటే అక్కడే పోస్టల్ బ్యాలెట్, కు దరఖాస్తు చేసు కోవాలని నోడల్ అధికారి తెలిపారు. గుర్తింపు కార్డు తప్పనిసరి, ఇతర జిల్లాలో ఓటు ఉన్న వారు పోస్టల్ బ్యాలెట్ లకు దరఖాస్తు చేసు కోవచ్చున్నారు. హెూమ్ బ్యాలెట్ కు విస్తృత ఏర్పాటు చేసి ఉన్నాయి. అవసరమైన వారు స ద్వినియోగం చేసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఇన్చార్జి ఎంపీడీవో వెం కటేశ్వర రావు, ఎంఈఓ నసీంఆలీ పాల్గొ న్నారు

## ముప్పై సంవత్సరాలలో జరగాల్సిన అభివృద్ధిని ఐదు సంవత్సరాలలో చేసి చూపించాము



మిథున్ రెడ్డి పై మాజీ ముఖ్యమంత్రి పోటీ చేస్తున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పుంగనూరు అభివృద్ధిని అడ్డుకున్న ద్రోహి. ముఖ్యమంత్రిని చేసిన కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేశారు. వైఎస్ జగన్ ను 16 నెలల పాటు అక్రమంగా జైలు లో పెట్టింది కిరణ్ కుమార్ రెడ్డి. అన్ని రకాలుగా మనల్ని వేదించి.... ఇప్పుడు బిజెపి ముసుగులో ఎంపిగా పోటీ చేస్తున్నాడు. మిథున్ రెడ్డి మన నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అబివృద్ధి చేస్తున్నారు. అయన శ్రమ వల్ల మనకు జా తీయ రహదారి కూడా వచ్చింది. మిథున్ రెడ్డి ను గెలిపిస్తే మనకు మరింత మంచి చేస్తా రు .ఎమ్మెల్యే గా నన్ను, ఎంపి గా మిథున్ రె డ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతు న్నానన్నారు. నామినేషన్ పక్రియలో పాల్గొనడానికి పుంగనూరు నియోజక వర్గం లోని ప్రతి గ్రామం నుండి, అభిమానులు, కార్యకర్తలు బారీ ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా పుంగనూరు పట్టణమంతా జన సంద్రగా, పడుగ వా తావరనాన్ని తలపించినది. బహిరంగ సభ అనంతరం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన నామినేషన్ పత్రాలను పుంగనూరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారికి అందజేయడం జరిగింది



# కుప్పం గడ్డ ... టీడీపీ అడ్డా...!





చంద్రబాబు నామినేషన్ సందర్భంగా శుక్రవారం వేలాది మంది టిడిపి శ్రేణులు కుప్పంకు చేరుకోవడంతో కుప్పం పట్టణం కాస్త పసుపు మయంగా మారింది.

**లక్ష్మీపురం ఆలయంలో భువనేశ్వరి ప్రత్యేక పూజలు:** కుప్పం మున్సిపాలిటీలోని లక్ష్మీపురంలో వెలసిన శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయం శుక్రవారం నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భువనేశ్వరి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం నామినేషన్ పత్రాలను వరదరాజాస్వామి పాదాల చెంత పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద దివ్యాంగులు, విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నామినేషన్ కు డబ్బులు అందజేశారు.ద

**కుప్పంలో టీడీపీ భారీ ర్యాలీ:** ...కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా చంద్రబాబు తరుపున నామినేషన్ దాఖలు చేయడానికి నారా భువనేశ్వరి కుప్పంకు విచ్చేయడంతో పట్టణంలో తెలుగు తమ్ముళ్లు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. చెరువుకట్ట నుండి ప్రారంభం అయిన ర్యాలీలో నియోజకవర్గంలోని టీడపీ, బీజేపీ, జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జై చంద్రబాబు నినాదాలతో కుప్పం పట్టణం మార్మోగింది. భువనేశ్వరి పార్టీ శ్రేణులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.

**చంద్రబాబు నామినేషన్ కు విరాళాలు వెల్లువ:** నారా చంద్రబాబు నాయుడు నామినేషన్ కోసం విభిన్న ప్రతిభావంతులు, నిరుద్యోగ యువత, రైతులు విరాళాలు అందజేశారు. కుప్ప మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం శ్రీ వరదరాజస్వామి ఆలయం వద్ద నారా భువనేశ్వరుని కలిసిన విభిన్న ప్రతిభావంతులు, నిరుద్యోగ యువత, రైతులు చంద్రబాబు నామినేషన్ కోసం తమ వంతు విరాళాలను అందజేశారు. చంద్రబాబు కుప్పంలో భారీ మెజార్టీతో గెలిచి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షిస్తూ నారా భువనేశ్వరికి విరాళాలను అందజేశారు.

**చంద్రబాబు తరపున నామినేషన్ దాఖలు చేసిన భువనేశ్వరి:** కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తరుపున ఆయన సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం మధ్యాహ్నం 1.27 గంటలకు ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. భువనేశ్వరి వెంట ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పార్టీ ఇంచార్జ్ మునిరత్నం, ప్రపోజర్ సుభా ఉన్నారు. చంద్రబాబు తరుపున నామినేషన్ వేయడం చాలా సంతోషంగా ఉందని భువనేశ్వరి స్పష్టం చేశారు.

**ప్రజలుబాబుకు మద్దతుగా ఉన్నారు:భువనే శ్వరి...** కుప్పంలో శుక్రవారం చంద్రబాబు తరుపున నామినేషన్ దాఖలు చేసిన అనంతరం నారా భువనేశ్వరి మీడియాతో మాట్లాడుతూ. గత 5 ఏళ్లలో టీడీపీ కార్యకర్తలు, ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారని అన్నారు. ప్రజల ప్రభుత్వం రావాలి, ప్రజలు సైతం చంద్రబాబుకు మద్దతు తెలుపుతారని తెలిపారు. చంద్రబాబు కుప్పాన్ని మరింత అభివృద్ధి చేస్తారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో భూకబ్జాలు అధికమయ్యాయని, రాక్షస పాలన నుండి విముక్తి కలగాలని కోరారు. కుప్పం గడ్డ ... టీడీపీ అడ్డా ...కుప్పంలో పసుపు జెండా తప్ప మరో జెండాకు తావులేదన్నారు. చంద్రబాబు ను అరెస్టు చేసినప్పుడు నేను నిజం గెలవాలి కార్యక్రమాన్ని చేశాను. నా పార్టీ బిడ్డల కుటుంబాలను నేరుగా కలవడం నా అదృష్టంగా భావిసు_న్నాను. నిజం గెలవాలి కార్యక్రమం సమయంలో పార్టీ బిడ్డలే నాకు అండగా నిలిచారు. నేడు కుప్పంలో అంతకు మించి అన్నట్టు మీ ఉత్సాహం, ఆనందం చూస్తుంటే లక్ష మెజార్టీ ఖాయం అనిపిస్తోంది. నామినేషన్ కు బయలుదేరినప్పుడు యువత, నిరుద్యోగులు, మహిళలు, వికలాంగులు, రైతులు వచ్చి నామినేషన్ ఫీజు ఇచ్చారు. చంద్రబాబు సీఎం అయితేనే తమ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు.. వారు ఇచ్చిన డబ్బులతోనే నామినేషన్ వేస్తున్నాను. చంద్రబాబు ఏపీ ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలని చూశారు. వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని దోచేశారు. వైసీపీ నేతల దోపిడీకి అడ్డుపడిన టీడీపీ కార్యకర్తలను దారుణంగా చంపేశారు. వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేదు. రాష్ట్రంలో ప్రాంతాలు వేరైనా మనమంతా ఒక్కటే. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు వైసీపీ పాలనలో నలిగిపోయారు. వైసీపీ దుర్మార్గపు పాలనను రానున్న ఎన్నికల్లో ఓడించాలి. ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనను గద్దె దించాలి. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు జెండాలు వేరైనా అజెండాలు ఒక్కటే... అది ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడం. మే 13న జరిగే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులను రాష్ట్ర వ్యాప్తంగా గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు కుప్పం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



### పూతలపట్టు నియోజకవర్గంలో వైసీపీ తరపున నామినేషన్ వేసిన
# ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్




**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, నియోజకవర్గ కేంద్రంలోని ఎన్నికల కేంద్రంలో రెండో రోజు కొనసాగిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం పూతలపట్టు నియోజ కవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ ముత్తిరేవుల సునీల్ కుమార్ తన అనుచరుల మధ్య మండల తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి డి.చిన్నయ్య కు తన నామినేషన్ లు రెండు సెట్లు దాఖలు చేశారు. మొదటిగా కాణిపాక వినాయక స్వామి వారి దర్శించుకుని అనంతరం ఏం పైపల్లి పంచాయతీలో కుల దేవతను దర్శించుకున్నారు. అనంతరం పూతలపట్టు కాణిపాకం ఆర్చి వద్ద నుంచి వైసీపీ శ్రేణులతో కలిసి భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు గజమాలతో వారికి ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం లోని ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పటిష్ట భద్రత అమలు చేస్తున్నట్లు ఎస్పీ మణికంఠ చందోలు విలేకరుల సమావేశంలో తెలిపారు. నామినేషన్ల కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఎవరికి అనుమతి లేదని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు.

## సత్యవేడు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం నామినేషన్ పత్రాలు దాఖలు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** 169- సత్యవేడు నియోజకవర్గం జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేటి ఆదిమూలం సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నరసింహులు కి రిటర్నింగ్ అధికారి కార్యాలయం సత్యవేడు తాసిల్దార్ కార్యాలయం నందు శుక్రవారం నామినేషన్ పత్రాలు అందజేశారు.ద

## తిరుపతి పార్లమెంట్ వైసిపి ఎస్సీ అభ్యర్థిగా సి.నవ్య కిరణ్ నామినేషన్ దాఖలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** సి.నవ్య కిరణ్ వైఎస్ఆర్సీపీ తరపున 23- తిరుపతి పార్లమెంటు(ఎస్ సి) రిటర్నింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ కి శుక్రవారం స్థానిక తిరుపతి కలెక్టర్ ఛాంబర్ నందు నామినేషన్ పత్రాలు అందజేశారు.

### వైసిపి తిరుపతి పార్లమెంట్ ఎస్సీ అభ్యర్థిగా
## మద్దెల గురుమూర్తి నామినేషన్ దాఖలు



**తిరుపతి మేజర్ న్యూస్ :** మద్దిల గురుమూర్తి వైఎస్ఆర్సీపీ తరపున 23- తిరుపతి పార్లమెంటు(ఎస్ సి) రిటర్నింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ కి శుక్రవారం స్థానిక తిరుపతి కలెక్టర్ ఛాంబర్ నందు నామినేషన్ పత్రాలు అందజేశారు.

### కాంగ్రెస్ పార్లమెంట్ ఎస్సీ అభ్యర్థిగా
## డాక్టర్ చింతామోహన్ నామినేషన్ దాఖలు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** డాక్టర్ చింతా మోహన్ కాంగ్రెస్ పార్టీ తంపున 23- తిరుపతి పార్లమెంటు(ఎస్ సి) రిటర్నింగ్ అధికారి ప్రవీణ్ కుమార్,కి శుక్రవారం , స్థానిక తిరుపతి కలెక్టర్ ఛాంబర్ నందు నామినేషన్ పత్రాలు అందజేశారు.

## నామినేషన్ దాఖలు చేసిన- మాజీ మంత్రి



**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణ సమీప లంలోనే ఆర్డీవో కార్యాల యంలో శుక్రవారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరిగింది. అదేవిధంగా ఆయన సతీమణి రేణుక రెడ్డి కూడా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ నెల 22వ తేదీ వేలాది మందితో వెళ్లినా మినేషన్ వేయడానికిభారీగానే ప్రణాళికలో సిద్ధం చేస్తున్నారు .ఈ రోజుమంచి రోజు కావడంతోఒక సెట్ నామినేషన్ పత్రాలను ఆర్డీవో మనోజ్ రెడ్డికి సమర్పించారు.



# ఓటు స్వేచ్ఛగా వినియోగించుకోండి : తిరుపతి ఎస్పీ



ఫ్లాగ్ మార్చ్ నిరసిస్తున్న పోలీస్ బిఎస్ఎఫ్ బలగాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ప్రజల్లో భయాన్ని పోగొట్టేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని పోలీసులు చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ విశ్వకాంత్ పటేల్ ఆదేశాల మేరకు జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గ్రామాల ప్రాంతాలలో ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెస్ట్ సిఐ జయ నాయక్, ఎస్సై బాలకృష్ణ, బిఎస్ఎఫ్ ఎస్సై జి.సి. ఘోష్ ఆధ్వర్యంలో నగరంలోని సరోజినీ రోడ్డు గిరిపురం, పరసాల వీధి, పట్నాల వీధి, జ్యోతి సర్కిల్, ఐ.ఎస్. మహల్, నెహ్రూ నగర్, వెంకటరమణ లేఅవుట్, ఎల్ఐసి రోడ్డు, హమీద్ నగర్, పి.పి.బావిని, గిడ్డంగి వీధి, చిన్న బజారు, చింతకాయల వీధి, రామచంద్ర పుష్కరిణి, బొమ్మగుంట ప్రాంతాలలో బిఎస్ఎఫ్ బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చు ను నిర్వహించారు. అలాగే తొట్టంబేడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ రాఘవేంద్ర, బిఎస్ఎఫ్ సీఐ ఉమారాం ఆధ్వర్యంలో బోనుపల్లి, కాంచనపల్లి, చిట్టత్తూరు గ్రామాల పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాలలో బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి గ్రామస్థులతో సమావేశమై ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి వెస్ట్, తొట్టంబేడు పోలీస్ స్టేషన్ల సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

# ఆరణి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్ :** తిరుపతి కూటమి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి సీనియర్ నేత సింగంశెట్టి సుబ్బరామయ్య పిలుపునిచ్చారు. ఆరని ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొని చంద్రబాబు పవన్ కళ్యాణ్ అధికారంలోకి వస్తే ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను వాటికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జీడీ నెల్లూరు కాంగ్రెస్ అభ్యర్థికి బీఫార్ం అందించిన షర్మిల

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా రమేష్ బాబుకు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి బీపార్ం అందజేశారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి కర్నూలు జిల్లాలో పర్యటిస్తుండగా రమేష్ బాబు శుక్రవారం కలిశారు. ఆమె చేతుల మీదుగా రమేష్ బాబు బీఫామ్ అందుకున్నారు. మరదలు వైసీపీ అభ్యర్థి కృపాలక్ష్మిపై పోటీకి దిగడం ఖరారు అయినట్లు అయింది.



ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నుండి బీపారం అందుకుంటున్న రమేష్ బాబు

# మంత్రి ఆర్కె రోజా నామినేషన్ దాఖలు

**పుత్తూరు, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగరి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఆర్కే రోజా శుక్రవారం జనం.. జనం ప్రభంజనం అనే రీతిలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో నగరి పట్టణంలో పండుగ వాతావరణం కనిపించింది. నామినేషన్ పర్వానికి అన్ని మండలాలు, మున్సిపాలిటీల నుంచి జనం స్వచ్ఛందంగా తరలివచ్చారు. మంత్రి ఆర్కెరోజాతో పాటు సాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. కొత్తపేట అగర వినాయక స్వామి ఆలయంలోను, తిరుత్తణి సుబ్రమణ్యస్వామి ఆలయంలోను నామినేషన్‌కు పూజలు చేసిన అనంతరం ఆమె అగర వినాయక స్వామి ఆలయం నుంచి నామినేషన్ వేయడానికి ఓపెన్‌టాప్ వాహనంలో ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ ప్రారంభం అయినప్పటి నుంచి తహసీల్దార్ కార్యాలయం చేరేవరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా కనిపించారు. దారిపొడవునా కేరళ వాయిద్యాలు, మేళతాళాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జనం అత్యధిక సంఖ్యలో ఉండటంతో ఆమె ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకోవడానికి రెండు గంటల సమయం పట్టింది. పార్టీ జెండాలు పట్టుకొని జై జగన్, జై రోజమ్మ అంటూ నినాదాల చేస్తూ ముందుకు నడిచారు. జన నగరి ఉప్పొంగితే ఇలా ఉంటుందా అనేలా నామినేషన్ వేడుకలు సాగాయి. జెండాలు జతకట్టినా ఇంతలా రానిజనం ఒక్క జెండాకే విచ్చేయడంతో నామినేషన్ అందరికీ 'విన్' అనే సంకేతాన్ని ఇచ్చింది.



నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్తున్న మంత్రి రోజా

**క్రేన్‌లతో గజమాలలు:** ర్యాలీగా నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చిన మంత్రికి టవర్‌క్లాక్ సెంటర్‌లో క్రేన్ ద్వారా ఆపిల్‌తో చేసిన గజమాల, చావడి వద్ద నారింజ పండ్లతో చేసిన గజమాల వేయడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మంత్రి భర్త రాయలసీమవీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కే సెల్వమణి, సోదరులు కుమారస్వామి రెడ్డి, రామ్‌ప్రసాద్ రెడ్డి, నగరి, పుత్తూరు మున్సిపల్ చైర్మన్‌లు, నియోజకవర్గంలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, మున్సిపల్, మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు, వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు. అనంతరం6జేపీ మంత్రి ఆర్కేరోజా ఎన్నికల అధికారి వెంకటరెడ్డికి నామినేషన్ పత్రాలను అందజేశారు.

# అభినయ్ గెలుపుతో నెంబర్ వన్ సిటీగా తిరుపతి

- జగనన్న ఔదార్యంతో తిరుపతిని దేశంలోనే ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతాం
- సంక్షేమాన్ని అభివృద్ధిని అడ్డుకున్న బాబు, పవన్‌ను చిత్తుగా ఓడించండి
- ఇంటింటా ప్రచారంలో భూమన పిలుపు

**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** దేశంలోనే నెంబర్‌వన్‌గా ఆంధ్ర ప్రదేశ్ జగనన్న తీర్చిదిద్దితే... యువకుడు ఉత్సాహవంతుడు భూమున అభినయ్ రానున్న ఎన్నికలలో గెలుపుతో రాష్ట్రంలోనే నెంబర్ వన్ సిటీగా తిరుపతిని తీర్చిదిద్దుతారని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వైసిపి నాయకులు పెంచలయ్య ఆధ్వర్యంలో 46వ డివిజన్ పరిధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భూమనకు అశేష జనవాహిని బ్రహ్మరథం పట్టారు. ప్రజలు, అభిమానుల పెద్ద ఎత్తున రావడంతో వీధులన్నీ పోటెత్తాయి. భూమన కరుణాకర రెడ్డి పై అడుగడుగునా పూల వర్షం కురిపించారు. వీధి వీధిలో గజమాలలు వేస్తూ, మంగళ హారతులిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. భూమన అభినయ్ ను ఆశీర్వదించాలని కోరారు. జగనన్న ఔదార్యంతో తిరుపతిని దేశంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దారని తెలిపారు. భూమన అభినయ్ కి అవకాశం కల్పిస్తే తిరుపతిని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెడుతారని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చొరవతో టీటీడీ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, జీతాలు పెంచామని...అయితే చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూటమి అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల కమిషన్ కు తప్పుడు సమాచారం ఇస్తున్నారని తెలిపారు. అందుచేత చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూటమిని చిత్తుగా ఓడించాలని భూమన కరుణాకర రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేటర్లు తిరుపతి మునిరామిరెడ్డి, ఎమ్ శేఖర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మట్లి వెంకటరెడ్డి నాయకులు సిద్ధారెడ్డి, ప్రసాద్, రాజగోపాల్ రెడ్డి, తలారి రాజేంద్ర, బాలాజీ, బాల, బాలకృష్ణ, వీ మురళి, శీను, శివా, వడివేలు, శారదమ్మ, పుష్పా చౌదరి, పార్వతమ్మ, భాగ్య, లక్ష్మి, హేమ, మణ్యం మునిరెడ్డి, దేవదానం, ఆర్వీ మగీ మొదలియార్, పెరుగు బాబు యాదవ్, కంకణాల రమేష్ నాయుడు, గణపతి నాయుడు, జీవరత్నం రెడ్డి, మధుసూదన్ నాయుడు, విడగొట్టు రమణ, దాసు, మధు, రామచంద్రా రెడ్డి, వాసు యాదవ్, పలకల రామకృష్ణయ్య, కేశవులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే భూమనను గజమాలతో సత్కరిస్తున్న వైసీపీ నాయకులు

# చంద్రబాబు సభను జయప్రదం చేద్దాం

- టీడీపీ బీజేపీ జనసేన కూటమిని గెలిపిద్దాం
- ఎన్నికల ప్రచారంలో ఆదిమూలం పిలుపు

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** సత్యవేడులో నామినేషన్ వేసిన అనంతరం వరదయ్యపాలెం మండలంలోని కారిపాకం గ్రామం లోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని కూటమి అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ చంద్రబాబు సత్యవేడు పర్యటనను జయప్రదం చేయాలని, ప్రజలు స్వచ్చందంగా కదలిరావాలి అని పిలిపునిచ్చారు. చంద్రబాబు,పవన్ కళ్యాణ్,నరేంద్ర మోదీ,పురందేశ్వరిల ఆలోచన విధానం ఆమోద యోగ్యముగా ఉందని,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలి అంటే తప్పకుండ అసెంబ్లీ స్థానానికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని,తిరుపతి ఎంపీ అభ్యర్థిగా బీజేపీ కమలం గుర్తుపై ఓటు వేసి నరేంద్రమోదీని ప్రధాని చేయాలంటే,తిరుపతి ఎంపీగా విశ్రాంత ఐఏఎస్ వరప్రసాద్ ను గెలిపించాలని కోరారు.ప్రతి ఒక్కరికి అద్భుతమైన పథకాలు కూటమి ప్రవేశ పెట్టిందని అన్నారు.అన్ని రంగాల వారికి అనుకూలంగా కూటమి పాలన సాగుతుందని,అందరూ ఓటు వేసి ఆశీస్సులు అందించాలని కోరారు.ఇంటింటికి కూటమి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల, నియోజకవర్గం కూటమి ముఖ్య నాయకులతో పాటుగా, అయ్యప్పరెడ్డి, వేనాటి శేఖర్, రామారావు, నవీన్, సాయి, మునస్వామి, సురేష్, కుదిరి రమణయ్య, పోజుల వెంకటేశ్వర్లు, మన్నె మల్లికార్జున, నాప చంద్రమౌళి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దిరెడ్డిని విమర్శించే అర్హత కిరణ్‌కుమార్‌కు లేదు



**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్:** మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని విమర్శించే అర్హత మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డికి లేదని వైయస్ఆర్ యువజన విభాగం చిత్తూరు జిల్లా అధ్యక్షులు హేమంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆనాడు సోనియా గాంధీ కాళ్లు పట్టుకొని ముఖ్యమంత్రి అయిన వ్యక్తి కిరణ్ కుమార్ రెడ్డి అని, పదవీకాలం ముగిసాక కాంగ్రెస్‌కు మోసం చేశాడన్నారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే నీచుడు కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. నోరు అదుపులో పెట్టుకోకుంటే నాలుక కోస్తాం అని హెచ్చరించారు. పెద్దిరెడ్డికి, కిరన్‌కు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని అన్నారు. ఇప్పటికీ నాలుగు పార్టీలు మారిన ఊసరవెల్లి నల్లారి కుటుంబాన్ని ప్రజలు ఆదరించే పరిస్థితి లేదని అన్నారు. అన్ని పార్టీలు జత కట్టి కూటమిగా ఏర్పడినా, కుట్రలు చేసినా, కుతంత్రాలు చేసినా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుని ఆపలేరని అన్నారు.నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డిని, కిషోర్‌రెడ్డిని ఓడించి హైదరాబాద్‌కు పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో మరో సారి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన పీడీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో జరుగుతున్న జాతీయ, ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులను పిడి రాజ శేఖర్ పరిశీలించారు. కార్వేటినగరం పద్మ సరస్సు వద్ద జరుగుతున్న సప్లై ఛానల్, ఆర్కే విబిపేట పంచాయతీలో బౌండ్రి ట్రెంచ్ పనిని పరిశీలించారు. ఈ పనిలో వంద మందికి పైగా ఉపాది కూలీలు పని చేస్తుండటాన్ని గుర్తించి ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం కూలీలతో మాట్లాడుతూ ఆ పనులు చేస్తున్న కూలీలతో ముచ్చటించి వేతనాలు సక్రమంగా అందుతున్నాయా, దినసరి కూలీ ఎంత వస్తుంది.. అని ఆరా తీశారు. ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా ప్రతి రోజు ఉదయం 5.30 గంటల కల్లా పని ప్రదేశానికి చేరుకొని 10 గంటల వరకు ఉపాధి పనులను చేయాలన్నారు. ఉపాధి పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆర్‌కేవిబి పేట కు చేరుకొని రైతుల పొలాల్లో నిర్మిస్తున్న సరిహద్దు కందక పనులను పరిశీలించారు.సుమారు వందమంది పనిచేస్తున్న ఈ పనిలో నేల గట్టిగా ఉండటం వల్ల అక్కడ పనిచేస్తున్న కూలీలు పక్కన ఉన్న నీటిని తెచ్చి పని ప్రదేశంలో నేలను తడిపి కందకాలు త్రవ్వడాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం ఏపీఓల జాహ్నవి, జే ఈ రూప్ సుందర్ రెడ్డి, సాంకేతిక, క్షేత్ర సహాయకులు ఈశ్వర్, రాఘవేంద్ర పాల్గొన్నారు.



## మొబైల్ యాప్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెంకటే గౌడ



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధిని మొత్తం యాప్ రూపంలో పొందుపరుస్తూ తయారు చేసిన "మన పలమనేరు" మొబైల్ యాప్"ను పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించిన పలమనేరు నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే వెంకటే గౌడ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, యువరాజులు తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా శ్రీ ప్రగతి కళాశాల వార్షికోత్సవం



**కోట, మేజర్‌న్యూస్:** మండలం లోని శ్రీ ప్రగతి కళాశాల వార్షికోత్సవం శుక్రవారం సందడిగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ నటుడు ఆచంట మహేష్ పాల్గొన్నారు. ముందుగా శ్రీ ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ కిషోర్ నివాసంలో ఆచంట మహేష్ కు ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా మహేష్ ఆచంట సూర్య మేజర్ న్యూస్ ప్రతినిధితో ముచ్చటించారు. మాది స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా శంకరగుప్తం గ్రామం, విద్యాభ్యాసం ఎంబీఏ , మాది వ్యవసాయ కుటుంబం అని చెప్పుకొచ్చారు. నా అభిమాన నటులు మెగాస్టార్ చిరంజీవి రవితేజ నాకు ఇన్స్పిరేషన్ అన్నారు. మాసలపూడి సీరియల్ లో నటిస్తూ తర్వాత జబర్దస్త్ లో అడుగుపెట్టి అనంతరం సినిమా రంగం లో అడుగు పెట్టానన్నారు. సినిమా చూపిస్తా మామ, లోఫర్ ,ఖైదీ నెంబర్ 150, రంగస్థలం, మహానటి చిత్రాలతో పాటు దాదాపు 100 చిన్న పెద్ద సినిమాలు పూర్తి చేశానన్నారు. నాకు గ్రామీణ వాతావరణం అంటే చాలా ఇష్టమని, నా సొంత గ్రామం శంకర్ గుప్తం అంటే అభిమానం అన్నారు.

# రూ. 17 లక్షలు విలువజేసే మద్యం స్వాధీనం

### - నలుగురు అరెస్ట్..



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు రూరల్ సర్కిల్ పరిధిలోని కళ్యాణపురం (ఉజ్జినాయుడు కండ్రిగ) గస్తీ నిర్వహణలో భాగంగా నారాయణవనం పోలీసులు భారీ స్థాయిలో మద్యం బాక్సులను స్వాధీనం చేసుకొని ముద్దాయిలను రిమాండ్‌కు పంపించారు. పుత్తూరు ఎస్డిపిఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భాస్కర్ నాయక్ పర్యవేక్షణలో నారాయణవనం ఎస్సై లక్ష్మీనారాయణ వారి సిబ్బందితో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గస్తీ నిర్వహిస్తుండగా పుత్తూరు బైపాస్ రోడ్డు లోని కృష్ణమూర్తి జనరల్ స్టోర్ వద్ద శుక్రవారం ఉదయం 2:30 గంటలకు ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకుని విచారించారు. పుత్తూరు కామరాజ నగర్ చెందిన తిరునాకరస్ (42) తండ్రి ఎమ్మెస్ సుబ్రహ్మణ్యం, పుత్తూరు రూరల్ రామసముద్రం ఏ ఏడబ్ల్యు గ్రామానికి చెందిన లీలా కృష్ణ(25) తండ్రి రామ్మూర్తి వీరు ఇరువురు ఒక ఆటోలో వివిఎస్‌ఓపి బ్రాందీ 180 ఎమ్మెల్ బాటిల్లను 46 మద్యం బాక్సులను పట్టుకున్నామన్నారు. తరువాత వారిని విచారించగా పుత్తూరు మండలం, తిరుపతి- చెన్నై బైపాస్ రోడ్డులో వున్న SSS Weigh (బ్రిడ్జి వున్న రూమ్, 28-17/14లో కొన్ని మద్యం బాక్సులు వున్నట్టు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి శివ(42) లో అదుపులోకి తీసుకున్నారు. శివాని విచారించగా దిలీప్ అనే అతను అక్కడ మద్యం బాటిల్స్ నిల్వ చేసినట్లు విచారణలో తెలిసిందన్నారు. అందులో 239 మద్యం బాక్సులు ఉండగా ఒక్కొక్క బాక్సులో 48 మద్యం బాటిళ్ళు ఉన్నాయి. మొత్తం మద్యం బాటల్స్ 13,680, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మొత్తం విలువ రూ.17,23,680లు, ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా నారాయణ మనం ఎస్సై నలుగురు మద్యం విక్రేతరులను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికై సైకిల్ గుర్తుకు ఓటేయండి

### - తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంని బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఆశయాలతో, సిద్ధాంతాలతో నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపనున్నట్లు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూర్య ప్రతినిధితో తెలిపారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంని చంద్రబాబు నాయుడు సూచనలతో బొజ్జల గోపాల కృష్ణారెడ్డి గతంలో చేసిన విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామని తెలిపారు, ప్రధానంగా పేదవాడికి ఇల్లు త్రాగునీరు విద్య వైద్యం వంటి సమస్యలపై దృష్టి సారిస్తామని తెలిపారు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు.



టీడీపీ కరపత్రాలు పంపిణీ చేస్తున్న అంజూరు చక్రధర్

**బొజ్జల సుధీర్ రెడ్డిని గెలిపించండి : అంజూరు చక్రధర్**

జనసేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్, జనసేన బిజెపి బలపరిచిన టిడిపి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి 14 వార్డులో ఇంటి ఇంటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ, ఈ వార్డులో డ్రైనేజ్ వ్యవస్థ సరిగ్గా లేదు అని కొందరికి రేషన్ కార్డులు లేవని బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి రావడం జరిగింది. వాటిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి అదిమూలం గెలుపునకు కృషి

### : ఎన్ఆర్ఐ ఆణిముత్యం నందాకిషోర్ రెడ్డి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** సత్యవేడు టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేటి ఆదిమూలంను ఎన్ఆర్ఐ నందకిశోర్ రెడ్డి కలిశారు.ఆదిమూలంను,శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడుని శాలువాతో సత్కారించి,మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో టిడిపి జెండా జండా ఎగరడం ఖాయమన్నారు.రాష్ట్ర అభివృద్ధి చేయాలన్న రాష్ట్రంలో సంక్షేమ పాలన జరగాలన్న చంద్రబాబునాయుడు తోనే సాధ్యమన్నారు.వరదయ్యపాలెం మండలం లోను, ఆంబూరు గ్రామపంచాయతీ లోను టీడీపీ అభ్యర్థి అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుంటాము అని తెలియచేశారు.





## ఎమ్మెల్యే గెలుపునకు కృషి చేస్తాం

**వైకాపా జిల్లా సెక్రటరీ, మహిళ జిల్లా సెక్రటరీ ఉషా, సంయుక్త కార్యదర్శి గౌరమ్మ,సంయుక్త కార్యదర్శి నౌజియ**

**పలమనేరు మేజర్ న్యూస్ :** నూతనంగా ఎంపిక కాబడిన వైయస్ ఆర్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ మహిళ జిల్లా సెక్రటరీ ఉషా, సంయుక్త కార్యదర్శి గౌరమ్మ, సంయుక్త కార్యదర్శి నౌజియ శుక్రవారం పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ గారిని పలమనేరులోని తన కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి శాలవా కప్పి పూల బొకే అందించారు. మే-13 వ తేదీ జరగనున్న ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా కష్టపడి వెంకటేగౌడ గెలుపులో కీలక పాత్ర వహిస్తామని తెలపడం జరిగిందన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలి



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** దేశం అభివృద్ధి చెందాలంటే ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావాలని, కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తిరుపతి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావును, గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్‌లను గెలిపించాలని బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కోరారు. శుక్రవారం గూడు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ ఆధ్వర్యంలో, బిజెపి నాయకులు పట్టణంలోని సాధుపేట శక్తి కేంద్రము లో ఉన్న జనార్దన్ రెడ్డి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన భారతదేశం ఆర్థిక అభివృద్ధిలో ప్రపంచదేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వ పాలనను ప్రపంచ దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. తిరుపతి పార్లమెంటు ఎన్డీఏ అభ్యర్థి వెలగపూడి వరప్రసాద రావు గుర్తు కమలం,అదేవిధంగా గూడూరు నియోజకవర్గం ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ గుర్తు సైకిల్ మీద మీ పవిత్రమైన ఓటు వేసి గెలిపించవలసినదిగా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో యువ బిజెపి నాయకుడు కె. దయాకర్, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి బిందు మహేశ్వర్ రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షులు ఐ సురేష్ బాబు, బల్లి ప్రభాకర్ రావు, టౌన్ కార్యదర్శి చిట్టి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషే కం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆల యం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వ హించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

# మీరాసపాలెంలో వైసీపీకి షాక్



తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న గాలి భాను

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** నగరి నియోజకవర్గం రూరల్ మండలం మీరాసపాలెం గ్రామంలో వైసీపీ కు షాక్ తగిలింది. శుక్రవారం వైసీపీని వీడి 20 మంది ముస్లిం మైనారిటీలు నగరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. ఆయన వారికి పార్టీ కండువాలు వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. మీరాసపాలెం గ్రామంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఈరోజు నగరి నియోజకవర్గంలో ఎమ్మె ల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ విజయం కోసం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు అకర్షితులై , గాలి భాను ప్రకాష్ అడుగుజాడల్లో నడవడానికి మేము సైతం సిద్ధంగా ఉన్నామని మీరాసపాలెం గ్రామ మైనార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరామ న్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్, జలీల్ వి సత్తార్, ఖాదర్, రఫీ భాష, జయల భాష, జోహ ర్ బాషా, మహమ్మద్ అనీఫ్, టీ జైలా బాషా,బాబు బాషా, పుత్తూరు మైనారిటీ సెల్ మత గురువు మహమ్మద్ గౌస్, చిత్తూరు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కె షబ్దర్ బాషా, తెలు గు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ హమీద్ బాషా, అమీర్ జాన్ రసూల్, కరిమ్ పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ కలిగి ఉండాలి



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** వడమాలపేట జడ్పీ హై స్కూల్ నందు హెడ్ కరుణ నవనీతం నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ యందు రెండు స్కౌట్ యూనిట్స్ ఒక గైడ్ యూనిట్లను నూతనంగా గైడ్ కెప్టెన్‌గా జయప్రద స్కౌట్ మాస్టర్‌గా చంద్ర శేఖర రాజు, వేలాయుధం ముగ్గురు ఉపాధ్యాయులను నియమించి ఒక్కొక్క ఉపాధ్యాయనికి యూనిట్ నందు 32 మంది చొప్పున 96 మంది విద్యార్థులను మూడు యూనిట్ లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి శిక్షణా కార్యక్రమంలో పాల్గొని ఈ శిక్షణలో విద్యార్థి యొక్క ముఖ్యంగా ఆధ్యాత్మిక విలువలను తెలుసుకుంటూ శారీరక మానసిక ఓర్పు సహనాన్ని పెంపొందించుకుంటూ సమాజ సేవలో విశిష్ట సేవలు అందించడానికి చాలా విలువైనదిగా తోడ్పడుతుందన్నారు. ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థి దశలోనే శిక్షణ పొంది ఉన్నత స్థాయికి వెళ్లడానికి ఇదొక మంచి మార్గమని ప్రత్యేకంగా విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు విద్యార్థులకు గైడ్స్ సంబంధించిన శిక్షణ తరగతులపై తెలియపరుస్తూ స్కౌట్స్ అండ్ గైడ్స్ పైన ప్రత్యేక అవగాహన కల్పించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా వయోజన వనరుల కమిషనర్ ఎంఎం రెడ్డమ్మ ప్రాథమిక శిక్షణ ఇచ్చి, పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుల చేతులు మీదగా వారికి స్కార్ఫ్, ప్రవేశ్ బడ్జ్ ఇప్పించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్స్ చంద్ర శేఖర్ రాజు, వేలాయుధం, గైడ్ కెప్టెన్ జయప్రధ, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** స్థానిక 13వ డివిజన్ కు చెందిన తెలుగుదేశం నాయకురాళ్ళు కార్పొరేటర్ ఆంజనేయులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాపూరి ప్రసాద్, సూర్యనారాయణ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే భూమన నివాసం వద్ద టిడిపి నుంచి వైసీపీకి చేరిన సరోజమ్మ, నీలమ్మ, లక్ష్మమ్మ, నడిపమ్మ, తిరుమల, కామాక్షి, శ్రీను, పవన్ కుమార్, భూమన అభినయ్ రెడ్డి సమీక్షంలో పార్టీలో చేరగా వారికి ఎంపీ గురుమూర్తి పార్టీ కండువాను వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన మహిళలు మాట్లాడుతూ జగనన్న సంక్షేమముతో తిరుపతిని అభివృద్ధి పరుస్తున్న అభినయకు రానున్న ఎన్నికల్లో అండగా నిలిచి ఆయన గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. జగనన్న సంక్షేమ పథకాలకు ఆకర్షణతులై వైసీపీ పార్టీలో చేరామని చెప్పారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ సారధి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని అందుకు మీరందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన నాయకులు కోటూరు శశి, సాయి, చిన్న, కాటయ్య, వెంకటేష్, కన్నన్ పాల్గొన్నారు.



పార్టీ కండువాను వేసి వైసిపిలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్

# జగన్ ఆశయాలు కొనసాగిస్తా : కృపా లక్ష్మి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ ఆశయాలు నెరవేరుస్తానని గంగాధర నెల్లూరు వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మి అన్నారు. శుక్రవారం ఆరు మండలాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలా చేశారు. ర్యాలీ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలపరిచారని, వాటికి అనుగుణంగా తాను నడుచుకుంటానని, ప్రజల దీవెనలతో తాను శాసన సభ్యురాలుగా ఎన్నికయితానని వెల్లడించారు. తండ్రి నారాయణస్వామి బాటలో నడిచి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పదంలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. జన సమూహంతో తహసిల్దార్ కార్యాలయం వద్దకు అనంతరం గంగాధర నెల్లూరు ఆర్వోను కలసి తమ నామినేషన్ పత్రాలను అందజేశారు.



ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న వైకాపా అభ్యర్థి కృపాలక్ష్మి

# చిన్నగొట్టిగల్లు మండలంలో టీడీపీ ఖాళీ...

**- భాకరాపేట గ్రామ పంచాయతీలో 150 కుటుంబాలు చేరిక**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చిన్నగొట్టిగల్లు మండలంలో టీడీపీ వాష్ అవుట్ అయింది. వైసీపీలోకి భారీగా వలసలు వెల్లువెత్తాయి. తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో భాకరాపేట గ్రామ పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో వైసీపీ కండువాలు కప్పుకున్నారు. ఏకంగా 150 కుటుంబాలు వైసీపీలో చేరారు. వీరిని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆత్మీయంగా పలకరించారు.. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరం గా స్వాగతం పలికారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే సీఎం జగన్‌ను ఆదరిస్తారనేందుకు పార్టీలో మూకుమ్మడిగా చేరిన వారే నిదర్శనమన్నారు. ఇచ్చిన హామీలు 99 శాతం పూర్తి స్థాయిలో అమలు జరిగిందని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడించారు. మా ఇల్లు, మా ఊరు బాగు పడిందటే ఒక్క వైసిపి ప్రభుత్వంలోనే జరిగిందని చెప్పేందుకు మేము సిద్దమని తెలియజేశారు. కష్టకాలంలో అండగా నిలవడం, నమ్మి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చే నాయకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని కొనియాడారు. ఆయన కొడుకుగా, ఆయన సేవాతత్వం అలవర్చుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఆయన అఖండ విజయం కోసం సైన్యం లా పనిచేస్తానని తెలిపారు. టీడీపీ నుండి వైసీపీలో చేరిన వారిలో జయపాల్, నరేంద్ర, తుకేష్, లక్ష్మీదేవి, నంద, గణేష్, శివ, వినోద్, రాకి, దిల్, క్రిష్ణ, సుబ్రమణ్యం, రవి, దినకర్, సిసింద్రీ, అబ్బయ్య, రాము, నరేంద్ర, పవన్, వేణు, బాలాజి, మణి, మస్తాన్, ఉపేంద్ర, మహేష్ తదితరులు వైసీపీ కండువాలు కప్పుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో భాకరాపేట సర్పంచ్ సాకిరి. భూపాల్, డివిజన్ అధ్యక్షులు తమ్మిశెట్టి, గురుశంకర్, పార్టీ అధ్యక్షులు తైదుల, రమణ, షాబాద్ అలీఖాన్, పలపందల రాజశేఖర్, ఉమా, మణి, నాగప్ప, హరినాథ్, పురుషోత్తం, అరున్ రెడ్డి, రామయ్య పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వంలోనే వన్నెకుల క్షత్రియుల అభివృద్ధి సాధ్యం

**- వన్నెకుల క్షత్రియుల సంఘం జిల్లా అధ్యక్షులు కాశీ నాయకర్**

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** వన్యకుల క్షత్రియుల అభివృద్ధి వైకాపా పార్టీలోనే సాధ్యమని వన్యకుల క్షత్రియుల సంఘం జిల్లా అధ్యక్షులు కాశీ నాయకర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరం లోని స్థానిక గాంధీ రోడ్డు నందు గల వన్నె కల క్షత్రియుల సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వన్యకుల క్షత్రియుల సంఘం జిల్లా అధ్యక్షులు ఇతర నాయకులు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో రెండు కుల సంఘాలు లేవని ఉన్నది ఒకటే సంగమని తెలుగుదేశం నాయకులు తమ సంఘం నాయకులు కులస్తుల మధ్య చిచ్చు పెడుతున్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో వన్యకుల క్షత్రియలకు ఒరిగింది ఏమీ లేదని 14 సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో చంద్రబాబు నాయుడు వన్య కులస్తులకు చేసింది ఏమీ లేదని, తమ కులస్తులకు ఎమ్మెల్యే ఎంపీ నామినేటెడ్ పోస్టులు సైతం ఇవ్వలేదని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో తమ కులానికి చిత్తూరు నియోజకవర్గంలో రెండెకరాల భూమిని చిత్తూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో తమకు ప్రభుత్వం నుంచి లభించిందని ఇందుకు గాను వైకాపా అభ్యర్థి విజయానంద రెడ్డి 20 లక్షల రూపాయలను తన సొంత నిధుల నుంచి ఇవ్వడం జరిగిందని తమ కులస్తులంత వైకాపాకి ఓటు వేసి విజయానంద రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న వన్యకుల క్షత్రియుల సంఘం నాయకులు



## సత్యవేడులో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా కోనేటి ఆదిమూలం నామినేషన్ దాఖలు

- టీడీపీ రెబల్ అభ్యర్థిగా జేడీఆర్



**సత్యవేడు, మేజర్ న్యూస్:** నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో శనివారం టిడిపి, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా కోనేటి ఆదిమూలం నామినేషన్ దాఖలు చేశారు. అంతకు మునుపు ఆయన పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి నామినేషన్ పత్రాలను ఆయా దేవాలయాల వద్ద ఉంచి పూజలు చేసుకున్న తర్వాత సత్యవేడులో ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ ర్యాలీ నిర్వహించి, తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి ఈ కార్యక్రమాలను ఆదిమూలం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పల్లెలో, ప్రతి వాడలో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలను కలుసుకొని వారి అభిప్రాయాలకు అనుగుణంగా తాను ముందుకెళ్లడం జరుగుతుందని ఆదిమూలం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.అదే విధంగా టీడీపీ రెబల్ అభ్యర్థిగా జేడీఆర్ తరుపున జేడీఆర్ సతీమణి జేడి సుగుణమ్మ, వారి కుమార్తె రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి జేడి మౌనిక సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నరసింహులు గారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

# ఎన్నికల మార్గదర్శకాల మేరకు అభ్యర్థుల ఖర్చు ఉండాలి

- ఎన్నికల మార్గదర్శకాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం
- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

**తిరుపతి మేజర్ న్యూస్:** ముగ్గురు ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎన్నికల అభ్యర్థులకు సంబంధించిన ఎక్స్పెండిచర్ అకౌంటింగ్ పై చేపట్టిన చర్యలపై పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారులతో, నియోజక వర్గ అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్, అకౌంటింగ్ టీమ్ లతో పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ప్రదీప్ కుమార్, అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు విజి శేషాద్రి, మీను ఓలా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తో కలిసి సమీక్ష నిర్వహించి అభ్యర్థుల అకౌంటింగ్ రికార్డింగ్ పక్కాగా ఉండాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఎక్స్పెండిచర్ అబ్జార్వర్లు, కలెక్టర్ రిటర్నింగ్ అధికారులతో, నియోజక వర్గ అసిస్టెంట్ ఎక్స్పెండిచర్, అకౌంటింగ్ టీమ్ లతో, ఇన్కమ్ ట్యాక్స్, కమర్షియల్ ట్యాక్స్ తదితర అధికారులతో వర్చువల్ విధానంలో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభ్యర్థుల వ్యయానికి సంబంధించి రికార్డులు పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వివరిస్తూ సార్వత్రిక ఎన్నికలు 2024 షెడ్యూల్ మేరకు ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ ఈ నెల 18న విడుదల చేయడమైనది అని, స్టాటిక్ సర్వైవలేన్స్ టీమ్ లు పని చేస్తున్నాయని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, వీడియో సర్వవలేన్స్ టీమ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. సీజర్ జరిగిన వాటిలో పార్టీ ప్రచారాలకు పొలిటికల్ పార్టీ వారికి చెందిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల మేరకు పట్టు బడిన నగదు, విలువైన లోహాలు, ఫ్రీబీలు ఉన్నాయని, సామాన్య ప్రజానీకానికి చెందిన నగదు సీజ్ చేసిన వాటిని జిల్లా త్రిసభ్య కమిటీ ప్రతి దినం రెండు సార్లు సమావేశం అయి వారి రికార్డులను పరిశీలించి సరియైన పత్రాలు ఉంటే వారి నగదును తిరిగి వారికి విడుదల చేయడం జరుగుతోందని ఇప్పటివరకు 37 కేసులకు సంబంధించి రూ.67.87 లక్షలకు గాను 35 కేసులకు సంబంధించిన నగదు మొత్తం రూ.63.98 లక్షలు తిరిగి



వాటి సంబంధీకులకు అప్పగించడం జరిగిందనీ, పెండింగ్ 2 కేసులను రేపు క్లియర్ చేస్తామని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ విత్ డ్రా తేదీ నాడు ఈ నెల 29 న తుది అభ్యర్థుల జాబితా మేరకు అభ్యర్థి వారికి వ్యయాల నిర్వహణకు రిజిష్టర్ ఇవ్వాల్సి ఉంటుందని, అప్పుడు సక్రమంగా నిర్వహణకు అభ్యర్థులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వ్యయ పరిమితి మించి ఖర్చు చేస్తే అనర్హత అయ్యే అవకాశాలు ఉన్నాయని, అందుకని సక్రమంగా నిర్వహణ ఉండాలని సూచించారు. అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్, అకౌంటింగ్ టీమ్‌లు ఆర్ఓలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి చరణ్ రుద్రరాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో ఈఆర్ఓలు, ఎఈఆర్ఓలు, నోడల్ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో చిన్నారి మృతి!



**గుడిపాల. మేజర్‌న్యూస్:** మండలంలోని పాప సముద్రం పంచాయతీ అడవి చేను గ్రామానికి చెందిన భూపాల్ కుమార్తె తనూజ(7) వడదెబ్బతో మృతి చెందినట్లు సమాచారం. వివరాల మేరకు అడవి చేను స్థానిక ఎంపీపీ పాఠశాలలో తనుజ రెండో తరగతి చదువుతోంది శుక్రవారం మధ్యాహ్నం పైన కొంతసేపు ఎండలో ఆడుకుని ఇంటికి వచ్చిన కొద్దిసేపులో కళ్ళు తిరిగి పడిపోవడంతో చిన్నారిని తల్లిదండ్రులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

# నా జీవితం ప్రజాసేవకే అంకితం

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి
- ఆట్టహాసంగా జీడి నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థినిగా కళత్తూరు కృపా లక్ష్మి నామినేషన్ దాఖలు

**ఎస్ఆర్ పురం, వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధరనెల్లూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థినిగా కళత్తూరు కృపా లక్ష్మి తహశీల్దార్ వారి కార్యాలయంలో శుక్రవారం రిటర్నింగ్ అధికారి వెంకట శివ సమక్షంలో వైసీపీ నాయకులతో కలసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన తండ్రి డిప్యూటీ సీఎం నారాయణస్వామి, చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి జీడీ నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థినిగా వేలాదిమంది అభిమానుల సంపూర్ణమైన మద్దతుతో ఆమె నామినేషన్ చేశారు. పుత్తూరులోని ఆమె ఇంటి వద్ద ఉదయం ఏడు గంటలకు బయలుదేరి గంగాధర నెల్లూరు మండలం ఎస్ ఎస్ కొండలో వెలసిన సిద్దేశ్వర స్వామి వారి ఆలయంలో, జీడి నెల్లూరులోని అల్లి ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నా జీవితం ప్రజాసేవకే అంకితం చేస్తాను ఆశీర్వదించి గెలిపించండి అన్నారు ఈ కార్యక్రమానికి ఆరు మండలాల నుంచి 15 వేల మందికి పైగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కృపా లక్ష్మి తో పాటు ఎస్ఎస్ కొండ నుండి జీడి నెల్లూరుకు భారీ సంఖ్యలో ర్యాలీగా వచ్చి ఆమెకు మద్దతు పలికారు. ఈసారి కూడా జీడి నెల్లూరు నియోజకవర్గము వైసీపీనే గెలుస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.



# అరాచకాలు లేని నగరమే కూటమి లక్ష్యం

- వైసిపి పాలనలో తిరుపతిని బ్రష్టు పట్టించిన భూమన కుటుంబం
- రానున్న ఎన్నికల్లో వైసిపికి గుణపాఠం తప్పదు
- గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధిని ఆకాంక్షించాలని ఆరణి పిలుపు





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైసిపి తిరుపతిలో రాక్షస పాలనతో అరాచకాలు చేసి బ్రష్టు పట్టించారని, తిరుపతిలో తెలుగుదేశం బిజెపి బలపరిచిన జనసేన కూటమి అభ్యర్థి గెలుపుతో అరాచకంలేని నగరం చేయడమే తమ లక్ష్యమని ఆరణి శ్రీనివాసులు ప్రజలకు హామీఇచ్చారు. ఐదేళ్ళలో ఎమ్మెల్యే భూమన, ఆయన కుమారుడు అభినయ్ రెడ్డీలు తిరుపతి నగరాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. శుక్రవారం 24, 25 డివిజన్లలో టిడిపి క్లస్టర్ ఇన్చార్జి బుల్లెట్ రమణ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో తెలుగుదేశం, బిజేపి, జనసేన పార్టీల నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అరాచకాలు, అక్రమాలు లేని తిరుపతి తన ధ్యేయమని ఆరణి చెప్పారు. ఎమ్మెల్యే భూమన, ఆయన కుమారుడు అభినయ్ రెడ్డీలు తమ స్వార్థం కోసం తిరుపతి పేరును చెడగొట్టారని ఆయన ఆరోపించారు. ఐదేళ్ళలో తిరుపతి అభివృద్ధిని గాలికొదిలిన అబ్బా కొడుకులు తమ స్వంత లభాం మాత్రం చూసుకున్నారని విమర్శించారు. జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాసుపై ఓటేసి తనను గెలించాలని కమలం గుర్తుపై ఓటేసి తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వరప్రసాద్ ను గెలిపించాలని ఆరణి శ్రీనివాసులు కోరారు. ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, మోహన్, టిడిపి నేతలు నర్సింహ యాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, దంపూరి భాస్కర్ యాదవ్, వట్టికుంట శంకర్ నారాయణ, పాటకం వెంకటేష్, రుద్రకోటి సదాశివం, సింగంశెట్టి సుబ్బరామయ్య, కరాటి చంద్ర, 24,25 డివిజన్ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు జలగం ఆనంద్, త్యాగరాజు, రాజారామ్, విశ్వనాథం, టిడిపి లీగల్ సెల్ నాయకులు రమణ, బిజేపి నాయకులు భానుప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, అజయ్ కుమార్, పొనగంటి భాస్కర్, వరప్రసాద్, జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, ఆకేపాటి సుభాషిణి, బండ్ల లక్ష్మీపతి రాయల్, హేమ కుమార్, కొండ రాజమోహన్, మునస్వామి, జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# నాయీ బ్రాహ్మణుల సంక్షేమమే టిడిపి ధ్యేయం - బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీని స్థాపించిన నాటి నుండి నేటి వరకు అటు రాజకీయ పరంగా, ఇటు ఆర్థికంగానూ అన్ని వర్గాలతో సమానంగా నాయీ బ్రాహ్మణులను అభివృద్ధి చెయ్యాలన్న లక్ష్యంతో పనిచేస్తూ, అవసరమైన సంక్షేమ పథకాలు, ప్రోత్సాహకాలను అందజేయడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని ఎన్డీయే కూటమి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. నాయీ బ్రాహ్మణ సాధికారతకు తెలుగుదేశం పార్టీ కృత నిశ్చయంతో ఉన్నదని సుధీర్ రెడ్డి తెలుపుతూ, చంద్రబాబు నాయుడు ప్రకటించిన బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా నాయీ బ్రాహ్మణులకు ప్రకటించిన హామీలను ప్రజలలోకి తీసుకెళ్ళడానికి తెలుగుదేశం పార్టీ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి రూపొందించిన కరపత్రాలను శుక్రవారం సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్క నాయీ బ్రాహ్మణులకు నాలుగు వేల రూపాయలు పెన్షన్, నాయీ బ్రాహ్మణులు నిర్వహించుకునే సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించి వారికి ఆర్థిక ఇబ్బందుల నుండి రక్షించి, కార్పొరేట్ సంస్థల దురాక్రమణ నుండి నాయీ బ్రాహ్మణ క్షవరశాలలను రక్షిస్తామని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల ప్రతీ దేవాలయంలో భక్తులు సమర్పించే తలనీలాలను సేకరించుకోవడానికి నాయీ బ్రాహ్మణులకు మాతమే అవకాశం కల్పించేలా నిబంధనలు అమలులోకి తెస్తామని సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మరియు తాలూకా పోలీసు స్టేషన్ల పరిధిలో ఆయా సిబ్బందికి క్షవర సేవ చేయడానికి అవసరమైన క్షురకులను నియమించడానికి ఉద్దేశించిన జీవో నెం. 26 ను అమలు చేస్తామని సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. నాయీ బ్రాహ్మణులకు అవసరమైన వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడానికి అన్ని జిల్లా కేంద్రాలలో బ్యూటీషియన్ కోర్సులను అందించే కళాశాలలు, సంగీత కళాశాలలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ధన్వంతరి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం, దేవాలయాలు మరియు నాయీ బ్రాహ్మణులకు మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడం వంటి అనేక అంశాలను నెరవేర్చడానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని తెలుపుతూ, రాబోయే ఎన్నికలలో ఎన్డీయే కూటమి బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అనే తనకు ఓటు వేసి అఖండ విజయాన్ని అందించమని ప్రతీ ఒక్క నాయీ బ్రాహ్మణ కుటుంబ సభ్యులను ప్రార్థిస్తున్నానని సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకుడు గోపి, కృష్ణమూర్తి, మహేంద్ర, రమేష్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, మహేష్, శంకర్, గిరిజన విభాగం తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు వస్తే బీసీలు గుర్తొస్తారా.?

**- బీసీల ఓట్ల కోసమే నామినేషన్ లో మేయర్ కు అవకాశం**
**- అభినయరెడ్డిపై ఈసీ చర్యలు తీసుకోవాలి**
**టిడిపి నగర అధ్యక్షులు శంకర్ నారాయణ డిమాండ్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మేయర్ కు దక్కాల్సిన గౌరవాన్ని దక్కకుండా చేసి నేడు ఓట్ల కోసమే బీసీలను అభినయ్ అక్కున చేర్చుకుంటున్నారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల వేళ బిసిలు గుర్తొచ్చారని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ ప్రశ్నించారు. మేయర్ డాక్టర్ శిరీషను మూడేళ్ళుగా అభినయ్ రెడ్డి అవమానాలపాలు చేసి నామిషేన్ వేసేటప్పుడు ఆమెకు చోటు కల్పించడం బిసి ఓట్ల కోసమేనని విమర్శించారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ, జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ లు మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్ రెడ్డి నామినేషన్ దాఖలులో మేయర్ ను ముందు పెట్టి బిసి ఓట్లను తమ వైపు తిప్పుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. అభినయరెడ్డి తన నామినేషన్ పత్రాలలో తనకు గాజుల మండ్యం, ఎస్వి పురం గ్రామాల పరిధిలో 19 ఎకరాల 66 సెంట్లు భూమి ఉందని చూపారన్నారు. దీనికి సమీపంలోనే టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల పట్టాలు కేటాయించడం జరిగిందన్నారు. అభినయరెడ్డి భూమి విలువ పెరగడానికి వేల మంది ఉద్యోగులకు దూరం అవుతున్న లెక్కచేయకుండా తమ సొంత ప్రయోజనాల కోసం టీటీడీ ఉద్యోగులను బలి పశువులను చేశారని అన్నారు. సొంత మనుషులకు లాభం చేకూర్చడానికి మాస్టర్ ప్లాన్ రోడ్లలో మార్పులు చేసి కోట్ల రూపాయలు వెనకేసుకున్నారని, ఎన్ని చేసిన తిరుపతిలో ఆరని శ్రీనివాసులు అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. మూడేళ్ళుగా మేయర్ అధికారాలను గుంజుకుని డాక్టర్ శిరీషను అవమానించితీరును బిసి ఎవరూ మరిచిపోరన్నారు. ఎన్డీఏ కూటమి బీసీలకు వెన్నంటి ఉంటుందని ఆయన తెలిపారు. నామినేషన్ సందర్భంగా అభినయ్ రెడ్డి రెండు గంటల పాటు నామినేషన్ కేంద్రంలో ఉండటం నిబంధనలకు విరుద్ధమని, ప్రధానమంత్రి సైతం నామినేషన్ దాఖలు చేశాక వెంటనే వెలుపలికి వచ్చేస్తారని అభినయ్ రెడ్డి మాత్రం రెండు గంటలు ఉండటం వెనుక అంతార్థం ఏమిటో ఎన్నికల సంఘం నిగ్గు తెల్చాలని కోరారు. కొందరు అధికారులు తీరు మార్చుకోక పోతే వచ్చే ప్రభుత్వంలో ఇబ్బందులు పడక తప్పదని హెచ్చరించారు. కాగా అభినయ్ రెడ్డి భూముల రేటు పెంచుకునేందుకే టిటిడి ఛైర్మన్ గా కరుణాకర్ రెడ్డి పాదిరేడు వద్ద టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయించారని ఆరోపించారు. టిటిడి ఛైర్మన్ పదవిని అడ్డం పెట్టుకుని కొడుకుకు లాభం చేకూర్చారని ఆయన ఆరోపించారు. ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకుని కరుణాకర్ రెడ్డిని టిటిడి ఛైర్మన్ గా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జనసేన నేత ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, లక్ష్మీపతి నాయుడు, సుబ్బరామ నాయుడు, నాగప్రసాద్, ముని కుమార్, దేవకుమార్ పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్** :పచ్చికాపలం రోడ్లు శుక్రవారం ఉదయం తిరుపతి నుండి పచ్చికాపల మీదుగా కార్వేటినగరంకి రాళ్లు తీసుకుని వస్తున్న లారీ చిన్న కనుమ వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీ కొనదంతో ప్రమాదంలో విద్యుత్ స్తంభం పూర్తిగా దెబ్బతింది, ఈ ప్రమాదంలో డ్రైవర్ కు గాయాలయింది.

## తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచార వాహనం ప్రారంభం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ఈ ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ జెడి జగన్ అన్నారు. శుక్రవారం రామచంద్రాపురం మండలం నెత్తకుప్పం మూలస్తానమ్మ ఆలయం చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తొలి ఎన్నికల ప్రచారం వాహనాని అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడి జగన్ మాట్లాడుతూ మే 13 తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల కోసం ఈ ప్రచార వాహనం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ వాహనం మండలంలోని నెత్తకుప్పం డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రతి రోజూ తిరుగుతూ సూపర్ సిక్స్ పతకాలు వివరిస్తారు అన్నారు. ప్రజలందరూ మండల అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుపై ఓటు వేసి పులివర్తి నానిని అఖండ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గిరి నాయుడు, లీలా మోహన్, కమలాకర్ రెడ్డి, రామిరెడ్డి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి ఎన్నికల నియమావళి ఉల్లంగణ

**చౌడేపల్లి(మేజర్ న్యూస్)** మండలం లోని పరికిదొన గ్రామ పంచాయతీ పరికిదొన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వేలూరి సుబ్రమణ్యం పుంగనూరు తెలుగుదేశం అభ్యర్థి చల్లా రామచంద్రరెడ్డి తో కలసి ఎన్నికల ప్రచారం లో పాల్గొనడం జరిగింది.ఈ విషయం పై పుంగనూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి పిర్యాదుచేయడం జరిగిందని పరికిదొన వై.కా.పా నాయకులు కరవ కుంట్ల బాబుతెలియజేశారు.ఈ సందర్బంగా బాబు మాట్లాడుతూ బి.పి.యం .సుబ్రమణ్యం పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఓట్లు కోసమే భూమనపై ఆరోపణలు

**- తిరుమల వాసుల కల నెరవేర్చిన ఘనత భూమనదే : వైసిపి యువజన విభాగం నేతలు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల వాసులు ఏళ్ల తరబడి అనుభవిస్తున్న సమస్యలకు మంచి పరిష్కారం చూపించిన వ్యక్తి భూమన కరుణాకర్ రెడ్డి మాత్రమేనని తిరుపతి జిల్లా వైసిపి యువజన విభాగం అధ్యక్షులు ఆరే అజయ్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్కడి నుంచో వచ్చి నేడు భూమన కుటుంబంపై విమర్శలు చేస్తూ ఓట్లు దండుకోవడానికి ప్రగల్భాలు పలుకుతున్న ఆరని శ్రీనివాసులకు ఈ విషయాలు తెలుసా అని ప్రశ్నించారు. తిరుపతి స్థానికులతో పాటు, తిరుమల స్థానికులకు మేలు చేసినది భూమన కరుణాకర్ రెడ్డి. అటువంటి వ్యక్తిపై లేనిపోని ఆరోపణలు చేయడం ఆరణికి సహేతుకం కాదన్నారు. తిరుపతి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతూ ఉద్యోగాల కల్పన కోసం తిరుపతి కార్పొరేషన్ పరిధిలో భూమి కొరత ఉండడంతో శెట్టిపల్లి గ్రామాన్ని నగరపాలక సంస్థలు విలీనం చేసి తద్వారా వచ్చిన శెట్టిపల్లి భూముల్లో ఐటి కారిడార్ ఏర్పాటు చేయాలని మంచి లక్ష్యంతో భూమన అభినయ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. పసుపులేటి సురేష్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో టిడిపికి బలిజలు దూరమయ్యారని గ్రహించి చంద్రబాబు నాయుడు ఓటమి జాబితాలో తిరుపతిని చేర్చి పవన్ కళ్యాణ్ కు అప్పగించడం జరిగిందన్నారు. కాపు కార్పొరేషన్ ద్వారా తిరుపతి నగరంలోని 29 వేల మందికి లోన్లు ఇస్తామని చెప్పి 874 మందికి మాత్రమే ఇచ్చి కాపులను అభివృద్ధి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అదే వైసిపి హాయంలో కాపు బలిజలకు 33 వేల కోట్లకు పైగా వారి ఖాతాలకు వివిధ పథకాల ద్వారా చేరిందని గుర్తు చేశారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని మసులుకోవాలని కూటమి పార్టీ నేతలకు సూచించారు. కార్తీక్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం 14,31,32 వార్డులో ఎన్నికల ప్రచారం శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిర్వహించారు, రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపించాలి. తెలుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడుముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉంది. వైసిపి నాయకుల బెదిరింపులకు వాలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దు. ప్రజలకు సేవచేసే వాలంటీర్లు ను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించం. వాలంటీర్లు యధావిధిగా చంద్రబాబు కొనసాగిస్తారు. వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారు, మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా నేను అండగా ఉంటా. ఎన్డీఏ కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ తరపున శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండని కోరారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ వి నాయుడు, పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ కంట రమేష్, ఎస్ సి వి దిలీప్, సత్రవాడ ప్రవీణ్, కాసారం రమేష్,కిట్టు, గుర్రప్ప శెట్టి,పోలూరు శ్రీనివాసులు రెడ్డి,యస్వంత్,వికీ, నారాయణ, ప్రతాప్,ప్రసాద్ నాయుడు,జయప్రకాశ్, మల్లీశ్వరి,శివ కుమార్ రెడ్డి,విజయ్,బాబు రెడ్డి,లెన్నిన్ బాబు,జయ నాయుడు, మునికృష్ణ ఆచారి,డాబా హరి,ప్రకాష్ నాయుడు,రకేష్, షఫీ, యస్వంత్, మునిరాజా యాదవ్,రేవంత్,నారాయణ యాదవ్, జగనధం నాయుడు, లక్కామనేని మధు,బీజేపీ కండ్రిగ ఉమ ,అమర్నాథ్, ఉమ సింగ్,జనసేన చక్రధర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు,

## తహసిల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**అధికారులు సద్వినియోగం చేసుకోవాలి:తహసిల్దార్ కే శ్రీనివాస శర్మ.**

**చిట్టమూరు మేజర్ న్యూస్...** ఎన్నికల విధుల్లో పా ల్గొనే అధికారులకు చిట్టమూరు తహసిల్దార్ కార్యాల యంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు తహసి ల్దార్ కే శ్రీనివాస శర్మ తెలిపారు.తిరుపతి జిల్లా కలె క్టర్, గూడూరు ఆర్డీవో ఆదేశాల మేరకు ఇతర జిల్లా ల్లో,ప్రాంతాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధి కా రులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పా టు చేసిన హెల్ప్ డెస్క్ ను అధికారులు సద్విని యో గం చేసుకోవాలన్నారు.స్థానిక తహసిల్దార్ కార్యాల యంలో పిఓ, ఏపీఓ,సెక్టార్ అధికారులు,మైక్రో అబ్జ ర్వర్లు మే 5వ తేదీ ఆదివారం, ఎన్నికలు విధులకు నియమింప బడిన ఇతర జిల్లాలకు చెందిన ఉద్యో గులు,అత్యవసర శాఖలకు చెందిన ఉద్యోగు లు,పోలీసులు, డ్రైవర్లు,క్లీనర్లు,వీడియో గ్రాఫర్ లు మే 6వ తేదీ సోమవారం ఓటు హక్కు వినియోగించుకునేందుకు తహసిల్దార్ కార్యాల యంలో ఏర్పాట్లు చేసినట్లు కూడా ప్రకటనలో తెలియజేశారు.ఈ అవకాశాన్ని అధికారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివ రాలకు తహసిల్దార్ కార్యాలయాన్ని సం ప్రది ంచాలన్నారు.కార్యక్రమంలో ఎంపీడీ వో నాగ రాజు,ఎంఈఓలు పాల్గొన్నారు.



### కుప్పంలో చంద్రబాబు తరపున
## నామినేషన్ దాఖలు చేసిన భువనేశ్వరి









### పుంగనూరు వై.కా.పా అభ్యర్థి
## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ దృశ్యాలు









# అరాచక పాలన అంతానికి తరలిరండి

## ప్రజాగళం సభలను జయప్రదం చేయండి

**: నరసింహ యాదవ్ పులుపు**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఒక్క చాంచు ఇస్తే అభివృద్ధి చేస్తానని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి అభివృద్ధికి నోచుకోక అరాచక పాలన చేస్తున్న వైసీపీని అంతం చేయడానికి ప్రజా గళం సభలను జయప్రదం చేయాలని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈనెల 20 శనివారం పార్లమెంటు పరిధిలోని గూడూరు, సర్వేపల్లి, నియోజకవర్గలలో జరిగే ప్రజాగళం సభలకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు హాజరవుతారన్నారు. ముందుగా ఉదయం 10 గంటలకు గూడూరు నియోజకవర్గంలోని సి ఆర్ రెడ్డి కళ్యాణ మండపంలో జరిగే సమావేశంలో పాల్గొంటారని, అనంతరం మూడు గంటలకు సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు గేట్ సెంటర్లో జరిగే రోడ్ షోకు హాజరై ప్రసంగిస్తారన్నారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు సత్యవేడు నియోజకవర్గం గంగమ్మ ఆలయం వద్ద జరిగే రోడ్ షోలో చంద్రబాబు పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారన్నారు. ప్రజలందరూ ఈ సభ సమావేశాలకు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక అరాచక పాలనతో అంతం చేస్తున్న వైసీపీని సాగనంపేందుకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. కాబట్టి ఏదైతే ఆ రోజు శాసనసభలో ఈ కౌరవ ప్రభుత్వం ఉన్నంతవరకు శాసనసభలోకి అడుగు పెట్టనని సవాల్ విసిరి గౌరవ సభ ఏర్పడినప్పుడే సభలో అడుగు పెట్టి రాష్ట్ర పరిపాలనను సుపరిపాలన దిశగా ప్రారంభిస్తానని బాబు చెప్పారన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీని ఈనాడు మనమందరం కలిసి చంద్రబాబు ఆశయాలు నెరవేర్చడానికి కంకణ బద్ధులై రానున్న సార్వత్రికి ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు కానుకగా ఇచ్చేందుకు ప్రజలందరూ కృషి చేయాలని కోరారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు



**కోట, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని మండల తహసిల్దార్ నాగరాజారావు, ఎంపీడీవో శంకరయ్యలు తెలిపారు. వారు శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఉద్యోగులందరూ వారు ఏ నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితాలో పేరు నమోదై ఉన్నదో తెలుసుకొని ఆ మండలానికి సంబంధించిన తహసిల్దార్ కార్యాలయంలో ఈ నెల 22వ తేదీ లోపు ఫారం- 12ను అందించాలని, పోస్టల్ బ్యాలెట్ ఫారాల స్వీకరణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించామని తెలిపారు. పోలింగ్ విధుల్లో ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఆథర్ పోలింగ్ ఆఫీసర్లు పాల్గొంటారు. ఒక్కో బూతులో ఒక పిఓ, ఒక ఏపీఓ, నలుగురు ఒపిఓ లు ఉంటారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు సంబంధించి వారి ఉద్యోగ ఐడి నంబరు, పని చేస్తున్న విభాగం, డెసిగ్నేషన్ తో పాటు వారికి ఓటు హక్కు ఎక్కడ ఉంది.. ఆ పోలింగ్ బూత్ వివరాలతో సహా ముందుగానే ఫారం -12 లో నింపి వాటిని అందజేయాలి. ఉదాహరణకు ఒక ఉద్యోగి ఏ మండలంలో పనిచేయుచున్నారో అతనికి ఆ నియోజకవర్గానికి సంబంధించిన మండలం నందలి ఓటు నమోదై ఉన్నచో ఆ ఉద్యోగి అదే మండల తహసిల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫారం ను సమర్పించవలెను. ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగి తిరుపతి జిల్లాలో పనిచేస్తూ ఎన్నికల విధులు ఉత్తర్వుల పొందిన ఉద్యోగస్తులు వారు పని చేస్తున్న మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఫారం -12 నందు పోస్టల్ బ్యాలెట్ ను దరఖాస్తు తో పాటు ఎన్నికల విధులకు సంబంధించిన నియామక ఉత్తర్వులను అందజేయవలెను.

## ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించు కోవాలి..



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** ఎలక్షన్ విధుల్లో పాల్గొని ఉద్యోగస్తు లకు, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోస్టల్ బ్యాలెట్ వినియో గించుకునే వారికి అవసరమైన పోస్టల్ బ్యాలెట్లు పొందేందుకు తహశీల్దార్ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని గూడూరు మం డల తహీల్దార్ కరుణ కుమార్ తెలిపారు గూడూరు పట్టణంలోని గూ డూరు తాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు మండల పరిధిలో అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈ క్రమంలో పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకునే వారు సంబంధిత తాసిల్దార్ కార్యాలయాల్లో ఈనెల 22వ తేదీలోగా ఫోరం 12 ద్వారా దరఖాస్తు చేసుకొని పోస్టల్ బ్యాలెట్లు పొందాలని తెలిపారు. గూడూరు తహశీల్దార్ కార్యాలయంలో అందుకు అవసరమైన హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేయడంజరిగిందని ఆయన తెలిపారు పోలింగ్ బూత్‌లు వద్దకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోలేని వారికి హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందని తెలిపారు. హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించదలచినవారు మండల తాసిల్దార్ కార్యాలయం, పోలింగ్ బూత్ అధికారిని

# మంత్రి పెద్దిరెడ్డిని విమర్శించే నైతిక అర్హత కిరణ్ కుమార్‌కు లేదు

**– వైసిపి ఎస్సీ, బీసీ మైనార్టీ నేతలు**



మాట్లాడుతున్న వైకాపా ఎస్సీ విభాగం రాష్ట్ర నేత మల్లారపు మధు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జీవితమంతా రాజకీయ లబ్ధి కోసం ఎంతటికైనా దిగజారే నైజం మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఇదేనని ఎస్సీ, బీసీ మైనార్టీ నేతలు విమర్శించారు. సీఎం పదవి కోసం పైరవీలతో చీకట్లో చిదంబరం కాళ్లు పట్టుకున్న చరిత్ర నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి దేనని స్పష్టం చేశారు. నిరంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కృషి చేసే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపిఎస్సి విభాగం రాష్ట్ర నేత మల్లారపు మధు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా నాయకురాలు డాక్టర్ మస్తానమ్మ మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి పై నల్లారి కిరణ్ కుమార్ చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండించారు. జిల్లాలో ఓ పెద్ద దిక్కుల రాజకీయం నడుపుతూ అభివృద్ధి కోసం అటు రాష్ట్రం జిల్లా అభివృద్ధి కోసం సహకరించడంతోపాటు తనును నమ్మిన ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా పక్షపాతి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని తెలిపారు. అలాంటి నాయకుడుపై నిన్న పీలేరు బహిరంగ సభలో మాట్లాడుతూ డిసీసీ అధ్యక్ష పదవి కోసం పెద్ది రెడ్డి తన కాళ్లు పట్టుకున్నాడని కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. పదవులను హుందాగా అనుభవించడం తప్ప ప్రజలకు చేసిన మేలు ఏముందని కిరణ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు. కిరణ్ కుమార్ రెడ్డి ఇంటి దరిదాపులకు పోవడానికి కూడా బడుగు బలహీన వర్గాలు భయపడే పరిస్థితి ఉందన్నారు. అయితే ప్రజా నేతగా ఓ పెద్ద మనిషిగా చలామణి అవుతున్న మంత్రి పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటి వద్ద ఎప్పుడు బడుగు బలహీన వర్గాలు ఉంటారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. పైరవీలతో సీఎం పదవి పొందేవు తప్ప ప్రజా బలంతో సీఎం కాలేదన్నది యావత్ ప్రజానీకానికి తెలుసని తెలిపారు. రాజకీయ విమర్శలు సాధారణమే అయితే హోదాను పెద్దరికన్ని మరిచి చౌకుబారు విమర్శలు చేయడం నీతిమాలిన చర్యలకు నిదర్శనం అన్నారు. రాజకీయ అవకాశాల కోసం ఆదరించిన పార్టీని విస్మరించి బిజెపిలో చేరిన నీకుట్ర రాజకీయాలకు త్వరలోనే ప్రజా గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజ్ గౌడ్, పార్టీ నేతలు నాగేంద్ర, రాజశేఖర్, నాగయ్య పాల్గొన్నారు.

# సంక్షేమం.. అభివృద్ధిని చూసి ఓటు వేయండి..

- **రాబోయేది మళ్లీ జగనన్న ప్రభుత్వమే..**
- **జగనన్న ముఖ్యమంత్రి అయితేనే పేదరికం పోతుంది**
- **చంద్రగిరి ఎన్నికల ప్రచారంలో చెవిరెడ్డి లక్ష్మీ**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** "జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమం.. ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన .. అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి.. రాబోయేది మళ్లీ జగనన్న ప్రభుత్వమే



అందరికీ మంచి జరుగుతుంది.. జగనన్న ముఖ్యమంత్రి అయితేనే పేదరికం పోతుంది.." అంటూ చెవిరెడ్డి లక్ష్మీ పేర్కొన్నారు. చంద్రగిరి పట్టణంలోని ఆకుతోటవీధి, కావమ్మగుడివీధి, పాతపేట ప్రాంతాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వమించారు. ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ చెవిరెడ్డి కుటుంబం అందించిన సాయంను గుర్తు చేశారు. అలాగే మోహిత్ రెడ్డికి చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తూ జగనన్న ఆశీర్వదించి జనం ముందుకు పంపించారని, మనమందరం ఆ బిడ్డను ఆదరించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. చెవిరెడ్డి బిడ్డగానే కాదు.. మీ అందరూ మెచ్చిన నాయకుడుగా ఎదగడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రతి ఇంటి వద్ద చెవిరెడ్డి లక్ష్మీకి హారతి పట్టి సాదరంగా స్వాగతం పలికిన మహిళలు మోహిత్ రెడ్డిని తమ బిడ్డగా ఆదరిస్తామని చెప్పి తమ మద్దతు తెలిపారు. కష్టంలో ఆదుకునే మనస్సు కలిగిన చెవిరెడ్డి బిడ్డకు భగవంతుడు మంచి చేస్తాడని, వచ్చే ఎన్నికల్లో విజయం వరించాలని పలువురు వృద్ధులు తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీజేపీ శక్తులను ఓడించండి : సిపిఎం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి, దాని కూటమి శక్తులను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపునిచ్చారు. మళ్లీ మోడీ ప్రధాని అయితే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే భారత దేశం పూర్తి స్థాయి హిందూ దేశంగా మారిపోతుందనీ, రాజ్యాంగానికే ప్రమాదం వాటిల్లుతుందని హెచ్చరించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో శుక్రవారం సిపిఎం శ్రీకాళహస్తి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన వందవాసి నాగరాజు మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడటంలో మోదీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలవాలని చూస్తోందని విమర్శించారు. మోడీ పాలనలో నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యం పెరిగిపోయిందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ తిరగబడ్డ నాయకులపై ఈడి, ఈసీ, సిబిఐలను ప్రయోగించి అణగదొక్కే ప్రయత్నం చేసిందని విమర్శించారు. ఏపీ విషయంలోనూ తీరని అన్యాయం చేసిన ఎన్డీఏ కూటిమితో ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, జనసేనలు జతకట్టడం సిగ్గుచేటు అన్నారు. మోడీ విధానం దేశానికి ప్రమాదమని హితవు పలికారు. హిందుత్వ నినాదంతో మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీ, దాని కూటమి శక్తులను ప్రజలు తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా, పోలవరం, మన్నవరం, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు సాధించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనీ, మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడిగేందుకు జనంలోకి వస్తారని ప్రశ్నించారు. ఏపీకి ప్రత్యేక హోదా రావాలన్నా, భారత రాజ్యాంగానికి భద్రత కావాలన్నా వామపక్షాలతో కూడిన ఇండియా కూటమి అధికారంలోకి రావాలనీ, ఈ నినాదాన్ని సిపిఎం కార్యకర్తలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపుకు కష్టపడాలని సూచించారు. అనంతరం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇండియా కూటమి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పోతుగుంట రాజేష్ నాయుడును కార్యకర్తలకు పరిచయం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పట్టణ బాధ్యుడు గంధం మణి, ఎస్ఎం షరీఫ్, పెనగడం గురవయ్య, రంగయ్య, హరినాథ్, ఓ.వెంకటరమణ, సత్య, వేణు, రెడ్డిపల్లి సురేష్, రాజా, వెలివేంద్రం, గురునాథం, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



# కణేకల్లులో ప్రజాగళం దృశ్యమాలిక



# ఆశీర్వదించండి... అభివృద్ధి ఏమిటో చూపెడతా

**- హంగు ఆర్భాటం లేకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు - ఎంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తి**



**తిరుపతి, మేజర్ న్యూస్:** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా మద్దిల గురుమూర్తి ఎలాంటి హంగు, ఆర్భాటాలు లేకుండా మధ్యాహ్నం గం.ఎ 12.28 ని.ఎ తిరుపతి కలెక్టర్ కార్యాలయం చేరుకొన్న ఆయన ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపీగా తన మూడు సంవత్సరాల పదవి కాలంలో తిరుపతి పార్లమెంట్ ప్రజలకి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమించానని అన్నారు. ఒకసారి మరోమారు తనకు ఓటు వేసి ఆశీర్వదిస్తే తిరుపతి పార్లమెంట్ ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని తెలియజేశారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సంక్షేమ పాలన కొనసాగించినదని అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల ముంగిట అన్ని సేవలు అందేలా చేశారని కొనియాడారు. పెత్తందారీలకు కొమ్ము కాసే ప్రతిపక్షాలు సంక్షేమ పథకాలపై కుట్రలు పన్నుతున్నాయని వారి మాయలో పడితే నిరుపేదలు అందుకొంటున్న విద్య, వైద్యం తోపాటుగా మొదలైన సేవలు అందవన్నారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరంగా మారుతుందని అన్నారు. ఈ కుట్రలను చెందించేందుకు తెలివిగా అలోచించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో మరోమారు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపరచవలసినదిగా కోరారు.

# బొజ్జల సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం

**- మాజీ శాసన సభ్యులు యస్.సి.వి నాయుడు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 14, 31, 32 వవార్డులల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు యస్.సి.వి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారని, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపిస్తారని అన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్, భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే విషనరీ నాయకులు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉందని అన్నారు. అలాగే వైసిపి నాయకుల బెదిరింపులకు వాలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దని, ప్రజలకు సేవచేసే వాలంటీర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించమని, వాలంటీర్లను యధావిధిగా చంద్రబాబు కొనసాగిస్తారని అన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.సి.వి దిలీప్ నాయుడు, సత్రవాడ ప్రవీణ్, కిరణ్ నాయుడు, ప్రసాద్ నాయుడు, ప్రకాష్ నాయుడు, నారాయణ యాదవ్, గోగినేని భాస్కర్ నాయుడు, సుబ్రహ్మణ్యం, హరి నాయుడు, వినయ్, విజయ్ కుమార్, కంఠా రమేష్, కాసారం రమేష్, కిట్టు, గుర్రప్ప శెట్టి, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, యస్వంత్, విక్కీ, నారాయణ, ప్రతాప్, జయప్రకాష్, మల్లీశ్వరి, శివ కుమార్ రెడ్డి, విజయ్, బాబు రెడ్డి, లెన్నిన్ బాబు, జయ నాయుడు, మునికృష్ణ ఆచారి, డాబా హరి, రాకేష్, షఫీ, యస్వంత్, మునిరాజా యాదవ్, రేవంత్, జగన్నాధం నాయుడు, లక్ష్మనేని మధు, బీజేపీ కండ్రిగ ఉమ, అమర్నాథ్, ఉమ సింగ్, జనసేన నాయకులు కొట్టే సాయి, కొట్టే చక్రధర్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరి అడుగులు కూటమి వైపే

**- ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్**



**కోట,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించేందుకు అందరి అడుగులు కూటమి వైపే పడుతున్నాయని తిరుపతి పార్లమెంట్ కోటమే అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ అన్నారు. శుక్రవారం ప్రచారంలో భాగంగా కోట మండలంలో వెంకన్నపాలెం, కోట లో బిజెపి నాయకులను కలిశారు. అనంతరం పాట బజార్ సెంటర్లో వ్యాపారస్తులతో కలసి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఉమ్మడి నెల్లూరు జిల్లా మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయనను శాలువా కప్పి సత్కరించారు. ఆయన టిడిపిలో చేరికపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ ప్రజలు నామీద అభిమానంతో అత్యధిక మెజారిటీతో గెలిపించారన్నారు. వారికి స్వయంగా సేవ చేసుకునే భాగ్యం కలిగిందన్నారు. కొన్ని దుష్ట శక్తులు ప్రజలకు సేవ చేయకుండా అడ్డు తగిలారన్నారు. మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రిని చెప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డి మాట తప్పడమే అలవాటు చేసుకున్నారన్నారు. గూడూరు నియోజకవర్గంలో సిలికా ,తెల్ల రాయి, గ్రావెల్ ను విపరీతంగా దోచేశారన్నారు. ప్రజల సొమ్మును విపరీతంగా కొంతమందికే దోచిపెట్టడం మంచిది కాదని సొసైటీల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందా లన్నందుకే నన్ను దూరం పెట్టారన్నారు. స్వయంగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదన్నారు. నాకున్న అపార అనుభవంతో పేద ప్రజలకు సేవ చేయడమే పనిగా పెట్టుకున్నా నన్ను ప్రజలకు దూరం చేసే కుట్ర నియోజకవర్గంలో జరిగిందన్నారు. బాలినేని ,వేమిరెడ్డి సమక్షంలో నన్ను తీవ్రంగా అవమానించారన్నారు.ప్రజల నుండి నన్ను ఎప్పటికీ విడదీయలేరని కూటమి తిరుపతి ఎంపీ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలిచి పార్లమెంట్ నియోజకవర్గానికి సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వాకా విజయభాస్కర్ రెడ్డి, గుర్రం అశోక్ ,మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి ,పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి, వంక రమణయ్య, బిజెపి నియోజకవర్గ పరిశీలకులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, రాష్ట్రబిజెపి కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, కోట మండల బిజెపి అధ్యక్షులు సారంగం రమేష్ బాబు, అంబరీష్, టిడిపి, బిజెపి, జనసేన పాల్గొన్నారు.